# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక







ఉగాది శుభాకాంక్షలతో.. తె.క.స కార్యక్రమ వివరాలు పేజీ 19.

Telugu Fine Arts Society
c/o Dr. Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960

Non-Profit Org.
Bulk Rate
US Postage
PAID
Permit#55
SOMERSET,NJ

To

ADDRESS CORRECTION REQUESTED

April 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

# హైలేస... హైలేస...

వాళ్ళ దగ్గర వీళ్ళ దగ్గర కూర్చొని, సూరిబాబు దినదినం పేపరు చదువుతాడు. రాజకీయాలెప్పుడూ అతని నాలుక చివర ఉంటాయి. కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీల గురించి వారి వారి ప్రవృత్తుల గురించి ఎప్పుడూ చక్కని అభిప్రాయాలే చెప్తాడు.

మనిషిని చూస్తే-గంభీరంగానే ఉంటాడు. పాపం నిరుపేద! కిళ్ళీబడ్డీ నడిపే ఓ యువతి దగ్గర అతి తక్కువ జీతానికి జీవితాన్ని తగిలించి లాగించేస్తున్నాడు. ఏమి తింటున్నాడో... ఏమి లేదో...

అడుగడుగునా కష్టాలే... సోడాబుడ్లు ఖర్చు కావడానికి ఐస్ ఫ్యాక్టరీకి పోయి ఐసుదిమ్మలు కొనుక్కొని, జాగ్రత్తగా వాటిని పాడైన సైకిలు ట్యూబుతో సైకిలు కారియర్‌కు లాగికట్టి ఎదురు గాలులకు దిగి లాగుతూ మొత్తానికి సోడాబడ్డీ దగ్గరకు నిత్యం ఆ బరువైన దిమ్మలను చేర్చుతూ ఉంటాడు. మధ్య మధ్యలో ఆ దిమ్మల్ని అరలుగా పావులుగా కొట్టి చిన్ని చిన్ని బడ్డీ దుకాణాలకు అమ్మి తిరిగి ఫ్యాక్టరీకి వచ్చి ఆ అమ్మినంత సరుకూ మళ్ళీకొని తన దుకాణానికి తీసుకొనిపోతాడు. ఓ అరడజను వాడికలు కుదిరినట్లున్నాయి. ఇలా చేయడంవల్ల నిత్యం ఏడెనిమిది రూపాయలు కలిసొస్తాయి. ఇది నిజానికి పెట్టుబడి పెట్టకుండా ఆదాచేసే డాక్టర్ పట్టాభిగారి ప్రక్రియ! మంచిదే...

ఈ పనికి ఫ్యాక్టరీ యజమాని; ఆ సూరిబాబును ఆట పట్టించడం పరిపాటయింది.

'ఏం సూరిబాబూ... మీ షావుకారుణి యిచ్చే జీతంరాళ్ళతో పొట్ట వెళ్ళడం లేనట్లుంది. ఎందుకింత హైరాన! ఈ చివరనుంచి ఆ చివర వరకు ఆ చివరనుంచి ఈ చివరకు ఈ బరువు లాగుతూ... హైలేస... హైలేస...' అంటూ తిరుగుడు కాకినవ్వు-నవ్వుతూ కళ్ళు తిప్పాడు ఫ్యాక్టరీ యజమాని.

'బాగుందండీ మీగోల! యీ కిళ్ళీలకూ, సిగరెట్లకూ - అదే పిట్ట రెట్టలనుకోండి; అంతా గోవిందా...' కిళ్ళీ నోటితో పళ్ళు ఎరుపును మెరిపించాడు సూరిబాబు.

'ఎందుకయ్యా... సముద్రంలో పోస్తావు... మానెయ్యగూడదూ... సుకానికి సుకం ఆదాకు ఆదా...' 'నన్ను మాదు ఇలాంటి ఖర్చు లేవీ లేవు' అన్నాడు ఆ ఫ్యాక్టరీ పెద్దోడు.

సూరిబాబు ఐసు దిమ్మల్ని గట్టిగా బలంగా సైకిలు పైకి కద్దూ్తా, 'నిజమండీ... మానలేక పోతున్నాను .ఏటో అనుకుంటాంకాని కొన్ని కొన్ని మానలేం... మాట వరసకు మీరే మాడండి... హిందూ కొంటారు, తెలుగులో రెండు దినపత్రికలు కొంటారు. వారం వారం వచ్చే పుస్తకాలు కొంటారు. ఇవి చాలక నెల నెలా వచ్చేవి కొంటారు. ఇవి చాలదన్నట్టు యింమ మించు రోజూ సినిమాలు చూస్తారు. ఇవన్నీ మానేస్తే ఎవరికైనా బోలెడు మిగులే... పెద్దగా వార్తలు చదవకపోతే, సినిమాలు మాడకపోతే కొంపమునిగిపోదు కదా... కాని ఉండలేం... మరి ఈ ఖర్చులూ అంతేసార్... అలా అవుతూనే ఉంటాయి. కొన్ని కొన్ని తప్పించుకోలేం... అలా ఖర్చుల్లో తడుస్తూ ఉంటేకాని మనసు పచ్చబడదేమో! ఇదేనండీ జీవితం!' అంటూ గొప్ప సూరి వేదాంతాన్ని సంగీతంలా వినిపించి, సైకిలు ఈడ్చుకపోయాడు. సన్నగా నవ్వుతూనూ ఉన్నాడు. ఆరిపోయిన దివిటీలా మసిచే ప్రొప్రయిటరు వేదాంతం వంటబట్టేసి అలాగే నల్లగా మిగిలిపోయాడు!

✱



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 4 ఏప్రిల్ 1987 సంచిక: 4

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445–3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098



*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.



DR K.V. RAO, MR MAHESH SALADI, DR. K.V.R. CHARY
Mr. TANGIRALA LAKSHMINARAYANA, EDITORIAL COMM.


<u>మా మాట</u>: ఈ సంవత్సరం తానా సభల సంవత్సరం. ఆంధ్రప్రదేశ్ నుండి ఎందరో కళాకారులు ఇక్కడకు వస్తున్నారు. మనకున్న సమయములో కొన్ని ప్రదర్శనలను మాత్రమే ఏర్పాటు చేయవలెననుకున్నాము. మన సమితి తరఫున 'మాండొలిన్' శ్రీనివాస్ పర్యటనను, ఏప్రిల్ 19న కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము. జూలై 18న ఇంకో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము. ఆగష్టులో మన తెలుగు జ్యోతి నిమిత్తమై ఒక ప్రదర్శన ఆగష్టులో వుంటుంది. ఇవేగాక మన సంఘ సభ్యుల యువ జనుల భరత నాట్య రంగ ప్రవేశ ప్రదర్శనలు ఎన్నో వున్నాయి. మొత్తానికి ఈ వేసవిలో మనందరికీ కన్నుల పండుగగా కార్యక్రమాలు. తానా సభలలో ప్రదర్శించటానికి మన సంఘ సభ్యులు 'భజంత్రీలు' నాటిక, ఒక నృత్య కార్యక్రమమునకు (Denver నుండి) తయారవుతున్నారు.

ఈ సంవత్సరము నుండి "అధ్యక్షుని ప్రశంసాపత్రము" అనే బహుమతిని ప్రతియేడాది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మన సంఘాభివృద్ధికి, తెలుగు సంస్కృతీ వికాసానికి తోడ్పడుతున్న వ్యక్తులకు అందజేయాలని మా కార్యవర్గము నిర్ణయించింది. అందరి సలహాలను తీసుకొని అధ్యక్షుడు నిర్ణయం తీసుకొంటారు. ఒక జ్ఞాపికను, నగదు బహుమతిని కూడా ఇవ్వాలని ఆశిస్తున్నాం.

శుభాకాంక్షలతో — రామకృష్ణ జొన్నాద (కిర)

## విషయసూచిక ..........INDEX :


1. తొలి పలుకు .......... 4
2. హైలేసా హైలేసా .. కథ ... రంధి సోమరాజు .......... 3
3. మాండొలిన్ శ్రీనివాస్ .......... 5
4. సుందర కాండము .... ఉషశ్రీ .......... 6,7
5. జుట్టు .. స్కెచ్ .. భావరాజు పరబ్రహ్మమూర్తి .......... 8
6. 20 Questions .. ANUPAMA KATTOJU .......... 9
7. వసంతాగమనం ... గేయం .. ఇంద్రగంటి జానకీ బాల .......... 10
8. చైత్రరథికుడు .. గేయం .. డా॥ దాశరథి .......... 10
9. పునరుక్తి ... గేయం ... శనగన నరసింహ స్వామి .......... 10
10. ప్రభవ ప్రగతి .. గేయం .. చలికొండ అప్పారావు .......... 10
11. నిజం ... గేయం ... తన్నీడి గంగాధర్ .......... 11
12. NEWYEAR DAY .. కందాయ ఫలము .......... 12
13. పుష్కరములు ... రాధికా శాస్త్రి .......... 13,14,15
14. విడాకులు .. కథ ... సీయస్సీ మురళి .......... 16
15. మరోటూ ---- భైరవయ్య .. కథ .......... 17
16. ప్రభవ ... గేయం .. వేమూరి వేంకట రామనాథం .......... 18
17. Application Form .......... 19
18. ఉగాది కార్యక్రమము .......... 20
19. QUESTION OF THE MONTH .......... 20
20. సంగీత మూర్తి త్రయ దినోత్సవం .. సమీక్ష .......... 21
21. NEWS .......... 23
22. NARAYANA KAVACHAM — VENKAT KANUMALLA .......... 24,25
23. అప్పు పావలా - బందెము ప్పావలా .. నాటిక .. తెన్నేటి సుధ .......... 26,27
24. YOUR Q's & OUR A's .......... 28,29,30
25. ప్రదర్శన ... కథ ... దాదా హయత్ .......... 31
26. MATRIMONIAL .......... 32
27. ANSWERS TO QUESTIONS .......... 33
28. IRS INFORMATION



<u>ADVERTISERS</u>: 1. Air India ..34;Ali Enterprises..30;ATIF..2;B&A Securities..6;Bank of Baroda..32;Bank of India..21;Century 21..20;Coral & Jade Novelty..10;Dama Venkaiah..27;Data Guru..7;Delhi Palace..8;Forth Marketing..9;India Bazaar..24;Jewels India..3;Kamala Enterprises.21;Kasthuri Potharaj M.D...22;Krishna Vempaty..22;Lakshmi Palace..18;Lakshmi Vadapalli M.D...20;Madras Sari Center..13;Murthy Mukkavilli..11;Paul Rajan..11;Prasad Gudavalli M.D...22;Radhika Nagubandi..15;R.K. Video..7;R.V. Yerramilli M.D...15;Sapna Sarees..35;Sam & Raj..36;Sari Emporium..16;Skyline Travels..5;State Bank of India..25;Thoga Viswam..12;Vijaya Radhakrishna M.D...12;VRD Systems..7;Neetha Corals..18.



**The articles published and the views expressed are those of the authors only and do not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# తెలుగు కళాసమితి

మిమ్మల్ని "కే.వి.రావు-జ్యోతిరావు" బహుమతి ప్రదానోత్సవమునకు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నది. ఈ బహుమతి చి. మాండొలిన్ శ్రీనివాస్ నకు ఆదివారం, ఏప్రిల్ 19, 1987, 5·30 PM హిక్‌మన్ హాల్ 138, డగ్లస్ కాంపస్, రట్గర్స్ యూనివర్సిటీ జార్జ్ స్ట్రీట్, న్యూ బ్రన్స్‌విక్, న్యూజెర్సీ లో శ్రీ ఆర్. సుబ్బరాజు, కుమారి కన్యాకుమారి (వయొలిన్), శ్రీ ఎస్.వి.రాజారావు (మృదంగం) లతో కలిసి జరుపబోవు మాండొలిన్ సంగీత కచ్చేరీలో యివ్వబడుతున్నది. ఏటేటా యీ బహుమతి రాజాలక్ష్మి బహుమతి గ్రహీతకు యిస్తున్నారు. ఈ బహుమానం వివిధ రంగాలలో విశేషప్రజ్ఞను చూపించిన వారికి యివ్వబడుతున్నది. ఇంతవరకు, 1980 శ్రీశ్రీ, 1981లో మంగళంపల్లి బాలమురళీకృష్ణ, 1982 లో బాపు, 1983 లో వెంపటి చిన్న సత్యం, నేరెళ్ళ వేణుమాధవ్, 1984 లో యలవర్తి నాయుడమ్మ, 1985 ఉప్పలపు శ్రీనివాస్, 1986 లో జి.కె.రెడ్డి గారికు యివ్వబడినది. తెలుగు కళాసమితి ద్వారా యీ కే.వి.రావు-జ్యోతిరావు బహుమతి ($1500 నగదు, ఉత్తర అమెరికా పర్యటనకు ఆహ్వానము) అందజేయబడుతుంది. ఈ ఆదర్శ కార్యానికి రావు దంపతులకు తెలుగు కళాసమితి అభినందనలను తెలుపుతున్నది.

అందరూ విచ్చేసి సభను జయప్రదం గావించండి!

---

TELUGU FINE ARTS SOCIETY, INC.

cordially invites you to the presentation of
K.V. RAO - JYOTHI RAO AWARD TO

## "MANDOLIN" U. SRINIVAS

during the mandolin concert

WITH GURU R. SUBBARAJU, A. KANYAKUMARI ON VIOLIN AND S.V. RAJA RAO ON MRIDANGAM ON Sunday, April 19, 1987, at 5:30 P.M. at Hickman Hall 138, Douglass Campus, Rutgers University, George Street, New Brunswick, New Jersey, U.S.A.

K.V. Rao - Jyothi Rao award, instituted by our life member and trustee Dr. K.V. Rao and Dr. Mrs. Jyothi Rao, is given annually to Raja Lakshmi Award(Madras) winner. It is given to individuals for their outstanding contributions in different fields & carries a cash award of $1500 and an invitation to visit the U.S.A. The past winners of this coveted awards are Sri Sri, the poet, 1980; M. Balamuralikrishna, the singer-composer, 1981; Bapu, the cartoonist & Director, 1982; Vempati Chinna Satyam, the kuchipudi dance teacher & N. Venumadhav, mimicry artist, 1983; Y. Nayudamma, the scientist, 1984; Mr. Srinivas, the mandolin wizard, 1985 & G.K. Reddy, the journalist, 1986. The award is presented in cooperation with TFAS. TFAS congratulates the Raos for their generosity and this noble gesture.

DONATION: $15, $10 (Rights of Admission Reserved) for the concert
(TFAS IS A NOT-FOR-PROFIT, TAX EXEMPT CORPORATION)

---


IATA

With Best Compliments From

"For a fare deal ........." dial
"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:
Mr.VIVIAN or
Mr.CHALAPATHI N.RAO
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

ఉషశ్రీ చెప్పిన

# శ్రీ సుందరకాండము



పుస్తక ప్రచురణ: శ్రీ పి.వి. రమణయ్య రాజా రాజ్యలక్ష్మి ఫౌండేషన్, మదరాసు.

శ్రీ సుందర కాండ పారాయణము చేస్తే మనస్సుకు, శరీరానికి కూడా మంచిది అని విజ్ఞులు చెప్పేవారు. ఏ విధంగా మంచి చేస్తుందోనని ఆలోచించడానికి కూడా సమయము లేక పోయేది ఆ రోజుల్లో. ఉషశ్రీ చక్కని తెలుగు భాషలో వ్రాసిన ఈ చిన్ని పుస్తకం ఎంతో బాగుంది. ఈ భావన అందరితో పంచుకోవడం మంచిదనిపించి తెలుగు జ్యోతిలో ప్రతి నెలా ప్రచురించేందుకు నిశ్చయించాం. అర్థం చెప్పిన ఉషశ్రీ గారికి, పుస్తకం ప్రచురించిన శ్రీ రాజా గారికి నమస్కారములు చెప్పుకుంటూ, అందరికీ శుభం కలుగగలదనే ఆశతో... కి.ర.

## లంకిణి

మేఘ మండలం వరకె ప్రేలాడే శిఖరాలతో అలరారే లంబ పర్వతం మీదుగా లంకా నగరంలో ప్రవేశించడానికి సాగుతున్నాడు హనుమంతుడు.

నయన మనోహరంగా ఉద్యానవనాలు.

నిర్మల జలాలతో నిండిన సరోవరాలు.

శరత్కాల మేఘ సదృశమైన భవనాలు.

సాగర శీకరాలతో వచ్చే చల్లని గాలులు.

ద్వార తోరణాలు—గృహ ప్రాంగణాలలో మత్తేభాలు. కాకోల విషభరిత మహాసర్ప రక్షితమైన పాతాళలోక రాజధాని భోగవతిని మరపిస్తున్నది లంకా నగరం.

విద్యుల్లతలు నిండిన మేఘాలలో కాంతులీనుతూ చండప్రచండ మారుతంతో అలరారే అమరావతిని పరిహసిస్తున్నది.

నగరం నిండా మయూర నృత్యాలు, రాజహంసల కలస్వనాలు. క్రౌంచ మిథునాల ఆహ్వానాలు. ఇన్నిటికీ తోడు నగరంలో విహరించే నర నారీ సమూహాల ఆభరణ ధ్వనులు. వాటిని మించి భేరీభాంకారాలు. అల్లకల్లోలంగా వుంది లంకానగరం.

అడుగడుగునా ఆయుధ హస్తులై రాక్షస యోధులు.

అన్నీ చూస్తున్నాడు హనుమంతుడు.

చూస్తున్న హనుమంతుని మనస్సు మరొక్కసారి ఆలోచించింది.

ఈ మహానగరంలో సుగ్రీవ, అంగద, నీలులతో పాటు కుముద, సుషేణ, మైంద, ద్వివిదులే కాక కేతుమాల ప్రాంత భల్లూకాధిపతి, కుశపర్వత వాసి అయిన వానరేశ్వరుడు ఇక్కడకు రాగలరు. మరొక క్షణం ఆలోచించాడు.

రామలక్ష్మణుల పరాక్రమం ముందు ఈ లంకా నగరం ఎంత!

అనుకోగానే ఆయన ఆనందం అవధులు దాటింది. మరొక్క మారు నగర సుందరిని తిలకించాడు. రత్నకాంతులే శరీర ఆచ్ఛాదన వస్త్రంగా, గోశాలలు భూషణకాంతులుగా, యంత్రాగారాలు సమున్నత వక్షోజాలుగా అలంకరించుకున్నట్లుంది లంకానగర రమణీమణి.

తాం రత్న వసనోపేతాం  
గోష్ఠాగారావతంసకాం  
యంత్రాగార స్తనీ మృద్ధాం  
ప్రమదా మివ భూషితామ్॥

లంకా నగర గృహ భవన సౌధాలలోని దీపకాంతులతో చీకటి అనేది లేకుండా పోయింది. ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

ఆ సమయానికి లంకానగర అధిష్ఠాన దేవత అటు వచ్చి, వికృతాకారంతో హనుమంతునికి అడ్డుగా నిలిచి ఒక సింహగర్జన చేసి—

నువ్వెవరవు? ఇక్కడికెందుకు వచ్చావ్?

నీ ప్రాణాలు పోయేలోగా నీ రాకకు కారణమేమిటో వివరంగా చెప్పు:

హను: ఇంత వికృత రూపంతో ఈ మహానగర ద్వారసమీపంలో వున్న నువ్వెవరివి? ఎందుకింత తీవ్రంగా మాట్లాడుతావు? అసలు నీ కథ ఏమిటి?

లంకిణి: రాక్షసేశ్వరుని ఆజ్ఞానుసారం లంకా నగరాన్ని రక్షిస్తున్నాను. నాకు తెలియకుండా ఈ నగరంలో అడుగుపెట్టడం అసాధ్యం. నీ ప్రాణాలు తీస్తున్నాను, సిద్ధంగా వుండు.

హను: ఉన్నత ప్రాకారంతో, మహోన్నత సౌధాలతో, ద్వార తోరణాలతో అలరారే ఈ నగరం, ఇక్కడి ఉద్యానవనాలలోని ఫలపుష్పభరిత లతలు, తరువులు చూడాలని వచ్చాను.

లంకిణి: వానరాధమా! నా అనుమతి లేకుండా అడుగు కదపగలవా!

హను: అమ్మాయీ! ఏం కొంప మునిగిందని యింత


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**  
**477 E. Butterfield Road, Suite 401**  
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**  
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

YOUTH FORUM

## 20 QUESTIONS OF THE MONTH

Ms. Anupama Kattoju
Mahwah, NJ. (18 yrs.)

(Every month some 20 interesting questions will be asked in this forum and answers are given elsewhere in this issue. We are happy to note that a teenager has sent questions this month. We wholeheartedly welcome and encourage reader participation......................Editor)

1. How many chromosomes are in the human body?
2. What is the haploid number in the human body? How about the Diplod Number?
3. What religion does actor Patrick Duffy (Star of Dallas) and singer Tina Turner belong to?
4. How many cells are there in a chicken egg that we eat?
5. What is the difference between the sperm in the male and the egg in the female?
6. How does the sky get its blue color?
7. Why can you smell an odor when you turn on a gas stove, actually when natural gas has no odor?
8. What state has the motto Friendship?
9. What year did the U.S. Mint make seven different pennies?
10. What makes substances dissolve in water?
11. What is the universal polar solvent?
12. Why does ice and snow melt when you put rock salt on it?
13. Why do substances such as oil and waxes not dissolve in water?
14. According to statistics what state has the most Mercedes Benzes?
15. What are the three types of rocks?
16. A person with what blood type can donate to a different person who has a different blood type?
17. What does the S stand for in former President Harry S. Truman?
18. What is the quadratic formula?
19. How did the word "Punch" (drink) come about?
20. How do substances exit and enter cells?

(For Answers see Page 32.)

**FORTH MARKETING**

*143-01 HOLLY AVENUE*
*FLUSHING, NEWYORK - 11355*

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS *** PAPRI *** EGG PLANT *** BITTER GOUARD
LONG BEANS *** WINTER MELON *** CHINESE SQUASH
INDIAN SQUASH *** PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the
HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

*(718) 445-5700 Bus.* *(718) 353-7678 Res.*

## వసంతాగమనం

గాలిలో వెచ్చదనం —
పరిసరాల కొత్తదనం —
క్షణ క్షణం మారుతున్న
అందాల చురుకు తనం —,
మంచు వేసిన మేలి ముసుగు
కొంచెంగా తొలగించి
పొంచి పొంచి చూస్తోంది వనం.
తనలోని ముగ్ధత్వానికి
తన్మయ మౌతోందీ దినం —

** ** *

ఇంటిముందు తోటలో
ఒంటరి కోయిల ఒకటి
సంగీత సాధన మొదలుపెట్టిన
కొత్త గాయినిలా
ఉండుండీ కూస్తోంది.
ఆకురాలి మోడైన ప్రతి తరువూ
కిసలయాల కొస మెరుపుల
నిలువెల్లా పులకిస్తోంది.
చిరు మొగ్గల చిలిపి ఊహల
ప్రతి తీగె హసిస్తోంది.
చిగురు చిగురుకో మొగ్గ, —
మొగ్గ మొగ్గ గుండెల్లో
మోసులెత్తిన రంగుల కలల వెల్లువ.

శిశిరాన్ని అనుకుని
వసంతం ఉంది వనికి
ఆశలు రాలిన ఈ బ్రతుక్కి
ఎప్పుడొస్తుంది మళ్ళీ ఆమని?

—ఇంద్రగంటి జానకీబాల

## చైత్ర రథికుడు

—డాక్టర్ దాశరథి

రమణీ తనువు
రసాల తరువు
వలుద వక్షోజములు
పక్వ ఫలరాజములు
యవ్వనమే వనం
నవ్వులే వసంతం
చెలి గళ కోకిలము
చేస్తుంది కలకలము
సుదతి వీక్షణములు
మదన శస్త్రాస్త్రములు
అధరాల నుండి చింది
సుధ రాలుతుంది
బంగారు బిందెల నుండి
పాలుకారిన లీల
ముదిత ఉరోజాల నుండి
ముత్యాల మాల

మదవతీ హృదయకుడుంగ ప్రాంగణంలోన
మదన కదన కుతూహల రాగాలాపన
అంగన రూపము
జంగమ దీపము
విప్లవ పతాక సదృశము
విరిసిన పలాశ కుసుమము

రెండు హృదయాలను బంధించే సూత్రము
మండుటెండల్లో దిగివచ్చిన చైత్రము
వసంతుడు వ్రాస్తున్నాడు ప్రణయినీ చిత్రము
మధుభాండమండితము పానశాలా సత్రము
సతతపాదయాత్రా పరాయణుడైన పథికుడు
శతసహస్ర కుసుమాలంకృత చైత్ర రథికుడు!

## ప్రభవ ప్రగతి

షష్ఠ దశవర్ష మాలికల సరిగ లొలిది
"ప్రభవ" వచ్చెను, వైభవ ప్రభలు వెలయ
క్షయను కల్గిన దేశ సంక్షోభ మెల్ల
సమసి దేశాన శాంతి సమకూరు గాత.
తెలుగు వత్సరంబు తొంగి చూచినంత
ప్రకృతి కాంత ఫక్కు మనుచు నవ్వె
సౌరభ సుమముల శుక పికారవముల
సర్వ జీవ కోటి సంతసింప
విజ్ఞాన వంతులై వెలయు తెలుగువారు
ప్రాగ్దేశముల యెంతో ప్రగతి గాంచి
మాతృదేశ ఖ్యాతి మహోన్నతికి పెంచె
ప్రభవ వారి ప్రభను పెంచుగాత.

— చలికొండ 6ప్పారావు
కాకినాడ

## పునరుక్తి

నిరుడు కనకాభిషేకము నిర్వహించి
మరచిపోయిన జగమెల్ల మరులు కొనగ
మల్లె పొదరిండ్లు మరి నిలువెల్ల పూచె
క్రొత్త యేడాది తొలుదొల్త గొడ్డువీగి.

2

మేటి సీతున ఆకులపాటు గనిన
చూత జగతీజమా మూల చూడ ముగను
తిరుగ చివురించె కుసుమ మంజరులు తురిమె
కొదమ కోయిల కోసమై యెదురు సూచె.

ఏటి నీళుల మాటికి ఈదులాడి
కొసరి విరిపూల వలపులు కొల్లకొట్టి
మలయగిరి గహ్వరంబుల మాటువడిన
మందమారుత నిచయంబు మరల సాగె.

4

ప్రాత సంవత్సరము వెంట పరుగువారి
క్రొత్త బాధలతో కొట్టుకొనును గాక
అభినవాబ్దము కోసమై అర్రుసాచి
స్వాగతము పల్కుజనము నవప్రియమ్ము!

—శనగన నరసింహస్వామి

## నిజం!

ప్రతీ రోజూ
నువ్వు
కాలేజీలో
ఏడిపించే చిన్నది
ఒకప్పుడు విన్న
ఏడుస్తూనే కన్నది:
రేపు నీ భార్య
ఏడుస్తూనే కనేది!!

—తవ్విడి గంగాధర్




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With:
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## TELUGU NEW YEARDAY- MARCH 30, 1987.

We follow lunar calendar and depending upon the movement of the moon our new year's day is celebrated at different times each year. This year it falls on March 30, 1987. We have assigned a name for each in a cycle of 60. This year it is named as PRABHAVA, the first year in the cycle. Our day starts with taking a head bath (self-purification), wearing new clothes (appear differently) and eating a soup made up of tender leaves from neem tree, brown sugar, tamarind juice etc. Each of these items has a different taste. The mixture indicates the many happenings in life, good and bad. We then visit neighbors and friends and wish them a happy new year. After offering prayers to God in a temple, we gather around a priest to hear his forecasts about the happenings in the year ahead. Just like the weather man forecasts the weather based on the amount of precipitation, wind speed, wind direction and also on years' of experience, our Indian astrologers predict the future by observing the position and movements of the plannets and stars with respect to the position of sun and earth. They can also predict one's future by first ascertaining the position of these plannets at the time of one's birth and by observing and calculating the variances in those plannets at any instant. They can then infer the influences of these positions on you and your behaviour based on a set theory and thousands' of years of experience. After all, nature should have an effect on human nature!

We all then have a feastly dinner in company of all membedrs of the family and friends. UGADI, beginning of an era, is one of the important days for all of us. (KR)

ఆదాయవ్యయములు

| | | | |
|---|---|---|---|
| మేషవృశ్చికములకు | ఆ 14 వ్య 2 | వృషభతులలు | ఆ 8 వ్య 11 |
| మిథునకన్యలు | ఆ 11 వ్య 8 | కర్కాటకం | ఆ 5 వ్య 8 |
| సింహం | ఆ 8 వ్య 2 | ధనుమీనములు | ఆ 2 వ్య 11 |
| మకరకుంభములు | ఆ 5 వ్య 5 | సర్వాదాయము | 58 |
| సర్వవ్యయము | 47 | | |

రాజ్యపూజ్య అవమానములు

| | | | |
|---|---|---|---|
| మేష | రా 4 అ 5 | తుల | రా 1 అ 7 |
| వృష | రా 7 అ 5 | వృశ్చి | రా 4 అ 7 |
| మిథు | రా 3 అ 1 | ధన | రా 7 అ 7 |
| కర్కాట | రా 6 అ 1 | మక | రా 8 అ 3 |
| సింహం | రా 2 అ 4 | కుంభ | రా 6 అ 3 |
| కన్య | రా 5 అ 4 | మీన | రా 2 అ 6 |

కందాయఫలము

| అ | భ | కృ | రో | మృ | ఆ | పున | పు | ఆ | మ | పుబ్బ | ఉత్త | హ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 | 1 | 4 | 7 | 2 | 5 | 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 |
| 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 |
| 1 | 3 | 0 | 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 | 1 | 3 | 0 |

| చి | స్వా | విశా | అనూ | జ్యే | మూ | పూషా | ఉ.షా | శ్రా | ధ | శత | పూభా | ఉభా | రేవ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 0 | 3 | 6 | 1 | 4 | 7 | 2 | 5 | 6 | 3 | 6 | 1 | 4 |
| 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 | 1 | 2 | 0 |
| 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 | 1 | 3 | 0 | 2 | 4 | 1 | 3 |


# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING WEEKENDS APPOINTEMNTS AVAILABLE



MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

# పుష్కరములు. .

శ్రీమతి రాధికా శాస్త్రి
RANDOLPH, NJ.

పూర్వము తుందిలుడను విప్రుడు శివుని గూర్చి తపము చేసి అతని అష్ట మూర్తులలో ఒకటైన జలరూపము పొంది పుష్కరుడను పేరుతో అతని యందైక్యమై యుండెను. బ్రహ్మ శివుని తపముచే మెప్పించి సృష్టికార్యమునకై జలరూపములో యున్న పుష్కరుని తన కమండలములో గ్రహించి తీసుకొనివెళ్ళెను. ఈ సమయమున బృహస్పతి బ్రహ్మను గూర్చి తపస్సుచేసి తనకు గ్రహాపతిత్వమును, సర్వజ్ఞత్వమును ఇచ్చుటయే గాక పుష్కరుని తనకధీనమొనర్పుమని కూడా వేడెను. బ్రహ్మ అందుకంగీకరించెను. పుష్కరుడు బ్రహ్మను చూసి "నేను మిమ్ము విడువజాలను. మీరు కూడా నాతో వచ్చిన ఎచ్చటకైననూ పోవుదు" నని పలికెను.

బ్రహ్మ, "పుష్కరా! బృహస్పతి మేషాది ద్వాదశ రాసులందును ప్రవేశించునప్పుడు మొదటి పండ్రెండు దినములును, చివరి పండ్రెండు దినములును మధ్యకాలమున మధ్యాహ్నము రెండు ముహూర్తముల కాలమున నీవు ఆయా నదులందు బృహస్పతితో యుండుము. ఆ సమయమున నేను సర్వదేవలతో వచ్చి నీవున్న చోట స్నానము చేసి అచటనే యుందు" నని పలికెను.

బృహస్పతి ఒక్కొక్క రాశి యందు ఒక్కొక్క సంవత్సరముండును. అప్పుడతడు బ్రహ్మాది దేవతా సహితుడైన పుష్కరునితో గంగాది ద్వాదశ జీవనదులందు ఒక్కొక్క యేడు నివసించుచు వానిని తత్తీరములను పవిత్రము చేయుచుండును. ఆ కాలములో ఆయా నదులకు పుష్కరములు కలుగుచుండును. పుష్కర సమయమున మానవులు ఆయా నదులందు స్నానము చేసి పితృదేవతలకు పిండ ప్రదానాదులొసంగి పితృఋణ విముక్తులగుదురు. బృహస్పతి సింహరాశిలో ప్రవేశించునప్పుడు గోదావరి నదికిని, కన్యారాశిలో ప్రవేశించునప్పుడు కృష్ణానదికిని పుష్కరములు కలుగును.

శ్లో॥ మేషే గంగా వృషే రేవా (నర్మద) మిథునేతు సరస్వతీ
కర్కాటే యమునా ప్రోక్తా, సింహే గోదావరీ స్మృతా॥
కన్యాయాం కృష్ణవేణీ చ, కావేరీ ఘటకే స్మృతా।
వృశ్చికే తామ్రపర్ణీ (భీమా) చ, చాపే పుష్కర(రథ్యా)వాహినీ॥
మకరే తుంగభద్రా చ, కుంభే సింధు నదీ స్మృతా।
మీనే ప్రణీతా చ నదీ గురో స్సంక్రమణే స్మృతా॥
పుష్కరాఖ్యో మునీనాం హి ప్రదేశోత్ర బుధైః స్మృతః॥

ఈ శ్లోకము వలన బృహస్పతి ఏ రాశిలో ప్రవేశించునపుడు ఏ నదికి పుష్కరములు వచ్చునో తెలియుచున్నది.

( కీ.శే. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని గారి "హిందూమతము" వ్యాసం దీని కాధారం ——— రా.శా )




Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE

FOR SPECIALIZED & PERSONAL CARE

FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399

# విడాకులు

సి యస్ మురళి
CLAREMONT, CA

మా యింటి పక్కన ఓ రాక్షసుడు ఓ అమ్మాయితో కాపురం చేస్తున్నాడు. రాక్షసుడి పేరు రజనీకాంతరావు. అమ్మాయిపేరు కాంత. రజనీకాంతుడికీ, కాంతకి ఇద్దరు పిల్లలు. ఆరేళ్ళ అమ్మాయి, మూడేళ్ళ అబ్బాయి.

రాక్షసుడి యింట్లోంచి వారానికి రెండు మూడు రాత్రుళ్ళ పాటైనా కాంతమ్మ ఏడుపులు, ఆర్తనాదాలు, పిల్లల శోకాలు, రజనీకాంతుడి గావుకేకలు వినిపిస్తుంటాయి. ఈ వ్యవహారం నేను వీళ్ళ యింట్లోకి వచ్చిన ఆర్నెల్లుగా చూస్తున్నాను. ఈ ఆర్నెల్లలో రెండుసార్లు కాంతమ్మ తీవ్రంగా గాయపడ్డం నేనెరుగుదును. ఓసారి ముంజేతికి కాస్టు, స్లింగ్ వేయించుకుని, మరోసారి తలకు పెద్ద బాండేజీతోను తిరగడం నేను చూశాను. ఎక్కువ సందర్భాల్లో ఆవిడ కళ్ళు వాచిపోయి, మొఖం ఉబ్బిపోయి వుండడం నాకు తెలుసు. దీనర్థం ఏమిటో నాకు తెలుసు. రావ్రతహస్తో బుద్ధివున్న ఏ వెధవాయికైనా తెలుస్తుంది. ఆ చుట్టుపక్కల ఉన్న ప్రతి యింటి వాళ్ళకూ ఆయింట్లో వారానికి రెండు మూడు రాత్రుళ్ళు రాక్షసుడిలాంటి రజనీకాంతుడు తన పెళ్ళాం కాంతమ్మని బాదుతున్నాడని తెలుసు. ఈ వ్యవహారం వాళ్ళు ఆ వీధిలో కాపురం పెట్టిన మూడు నాలుగేళ్ళుగా అలాగే జరుగుతూ వస్తున్నదని ఇరుగు పొరుగువాళ్ళు గుసగుసలాడుకుంటూ, ఎగతాళిచేస్తూ చెప్పుకుంటారు. చెప్తుంటారు.

రాక్షసుడికి యున్నారెన్ను కంపెనీలో కొలువు. ఇంచుమించు ఎప్పుడూ శుభ్రంగా ఉతికి, ఇస్త్రీచేసిన బట్టలు వేసుకుని తిరుగుతాడు. స్కూటరొకటి వుంది. వాళ్ళింట్లో ఓ టి.వి., ఓ వీడియో, ఓ గాసుపొయ్యి, ఓ రెఫ్రిజిరేటరు వగైరా మధ్య తరగతి నవనాగరికులు జరుపుకోటానికి కావలసిన కనీసావసరాలున్నాయ్. రజనీకాంతుడు చూడ్డానికి అందమైన మనిషే. బయట వాళ్ళతో ఎన్నడూ ఏ తగాదా పెట్టుకున్నావలేదు. ఏ ఆడదాన్నీ బలవంతం చేసినట్లుగాని, చుట్టుపక్క దుకాణాల్లో అప్పులు పెట్టినట్టుగానీ ఎవ్వరూ అనుకోగా నాకు తెలీదు. అయితే, అతనికి స్నేహితులు కూడా ఎవ్వరూ ఉన్నట్టులేదు. ఇంత సావాగా, మధ్యతరగతిగా తెలుగు సినిమా విలన్లా కాక హీరోలాగానే కన్పించే రజనీకాంతుడికి కాంతను అలా హింసపెట్టడం ఏం అలవాటో చాలామందికి అర్థంకాదు. పోనీ, కాంతయినా ఎవ్వరితోనన్నా చెప్పుకుంటుందా అంటే. అదీలేదు.

ఈ ఆర్నెల్లుగా ఈ హింసాకాండను పరోక్షంగా అవలోకిస్తూ అనుభవిస్తున్న సాడి ఆవకూరుస్త్నే నేను యింక భరించలేక ఓ సోమవారం ఉదయాన కాంత యింటికి వెళ్ళి, ఆవిడ్ని నిలదీసి నీయింట్లో రోజూ రాత్రి హత్యలు జరుగుతున్నాయా అని అడిగెయ్యాలని నిర్ణయించుకున్నాను. వాళ్ళ గడపముందు అడుగుపెట్టేసమయానికి రాక్షసుడు నవ్వుతూ ఏదో అంటున్నాడు. అస్పష్టంగా వినవస్తున్న ఆ మాటలివి.

ఏవయ్యా కాంతా... నాలాంటి రాక్షసుడితో కాపరం చెయ్యడానికి నీకెంత ఓపికున్నావారో గుర్తుచెయ్యాలనేనా నీఅబ్బ నీకు కాంత అని పేరెట్టింది... లేకపోతే







## MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

ఏ: అలాంటి రోజుల్లో ... ఎందుకే నీ... అపసవ్యపు పేరు ... దేవసాని అనో... మేనక సంబరు నూటపాతిక అనో పెట్టుండే నాకింత ఇబ్బంది ఉండేదికాదు కదే..." ఈ వెధవజోకు రోజూ ఓసారన్నా వేసి ఏడుస్తాడని తెలుస్తూనేవుంది. కాంతమ్మ ఏమీ జవాబివ్వనక్కర లేదు.

నేను తలుపు తట్టాను. రాక్షసుడే తలుపు తెరిచాడు. నన్ను వింతగా ఆశ్చర్యంగా చూశాడు.

"ఏంకావాలండి ?"

"మీ పక్కనవున్న యింట్లోనే వుంటున్నాను. మీ ఆవిడతో మాట్లాడదామని వచ్చాను."

"ఏం మాట్లాడుతారు ?"

"ఏదో పరిచయం చేసుకునే మాటలండి. ఆడవాళ్ళ మాటలు"

"సరే, అలాగే కానియ్యండి. ఆవిడ వంటింట్లోవుంది. అని బయటకు వెళ్ళి పోయాడు.

నేను లోపలకు వెళ్ళాను. పిల్లలున్న అలికిడి కాదు. కాంతమ్మ వంటింట్లో డైనింగ్ టేబిల్ మీదున్న కంచం, గ్లాసులూ తీసి శుభ్రం చేస్తోంది. నాకేసి ఆశ్చర్యంగా చూసింది.

నాపేరు కామాక్షి, మీ పక్కన వున్న యింట్లో ఆర్నెల్లుగా వుంటున్నాను.

"కూర్చోండి."

నేను బాంకులో పని చేస్తుంటానండి. చాలా రోజులుగా మీ యింటికి రావాలని అనుకుంటున్నాను. కాని కుదర లేదు. ఈ రోజు ఆఫీసుకు వెళ్ళకుండా యింట్లో వున్నాను. పురసతు అయింది కదానీ యిలా వచ్చాను.

కాంతమ్మ చిన్నగా నవ్వింది.

"పిల్లలేరి ?"

"అమ్మాయి స్కూలు కెళ్ళింది. కుర్రాడు కూడా స్కూలు కెళ్ళాడు" అంది. పల్లెకొచ్చి ముంత దాచడం ఎందుకని సూటిగా అడిగేశాను మనసులో మాట.

"రోజూ రాత్రిపూట మీ యింట్లోంచి ఏడుపులూ, పెడబొబ్బలూ వినపడ్తుంటాయి. ఏం జరుగు తుందండి ?"

అదా, మా ఆయనకి పిచ్చి కోపం. ఏదో మాటమీద మాట రావటమో, లేకపోతే నా మీద అనుమానం రావడమో- ఏదో ఒకటి జరుగుతుంది. దాంతో పూర్తిగా నిగ్రహం కోల్పోయి కొట్టడం, తన్నడం జరుగుతుంది. ఏడిస్తేనూ, కేకలేస్తేనూ కొంత ఉపశమనం కదాని నేను ఏడుస్తుంటాను. ఏమండి మీకు నిద్ర పట్టకుండా చేస్తున్నానా ?" అంది కాంత.

"అదేం కాదండి. నాకు కోపం కట్టలు తెంచుకు వస్తోంది. మీరు యీ చిత్రవధ ఎందుకు భరిస్తున్నారని అడగ దానికి వచ్చానండి"

"భరించ కూడదని చాలా సార్లు అనుకున్నానండి, కానిపిల్లలకోసం పడ్తున్నాను.

"మీరేనా చదువు కున్నారా ?"

"ఎమ్.ఏ. పాసయ్యాను."

ఎమ్. ఏ. పాసయిన మీకు, పిల్లల కోసం అయితే మాత్రం ఈ రకమైన కాపరం చెయ్యాల్సిన అవసరం ఏమిట్లే? మీకు ఏడవడం. చెప్పి భరించడం సరదా కాదుకదా"

"అబ్బే, అదేం లేదండి"

"రజనీ కాంతుడుగార్ని ప్రేమించి, పెళ్ళి చేసుకున్నారా" "పెళ్ళి చేసుకోక ముందు అలాగే అనుకునే వాళ్ళం. కానీ, యీ ఏడు సంవత్సరాల్లోనూ ఆ ప్రేమంతా ఇగిరి పోయింది.

"అతనంటే జాలా ?"

"ఆయన ఒక విధంగా జబ్బు మనిషండి. ఆ జబ్బు మానసికం. మా పెళ్ళైన కొత్తలో ఓసారి బాంబే వెళ్ళాం. అక్కడ ఓ డబ్బుతో మూల్గే ఆయన స్నేహితుడింట్లో వారం రోజుల పాటు వున్నాం. రెండు రాత్రులపాటు ఆ స్నేహితుడు తన యింట్లో వున్న బ్లూ ఫిలిమ్స్ వేసి చూపించాడు...

...బ్లూ ఫిలిమ్స్ అంటే తెలుసా మీకు ?" ఆగింది కాంత.

"వినడమే కాని చూడ లేదండి.

చూడకండి. వాటిల్లో ఆడాళ్ళకి మగాళ్ళకి మధ్య వుండే సంబంధాన్ని రకరకాలుగా మలిన పరచి, తలకిందులుచేసి చూపిస్తారు. ఒక మగాడు-ఇద్దరు ఆడాళ్ళు, ఒక ఆడది - ఇద్దరు మగాళ్ళు. ఇద్దరు ఆడాళ్ళు, ముగ్గురు మగాళ్లు ఇలా మనం చిన్నప్పట్నుంచీ తప్పనీ, బూతనీ నేర్చుకుని, అసహ్యించుకుంటూ వచ్చాం చూడండి అలాంటివన్నీ చూపిస్తారు. నేనవన్నీ వర్ణిస్తే మీరు వాంతి చేసుకుంటారు. ఇలాంటివాటిగురించి మన పూర్వీకులు కామశాస్త్రంలోకూడా రాశారని చదివిన వాళ్ళు చెప్పారని చదవనివాళ్ళు సైతం చెప్పుకుంటారు. ఈ విధమైన తలక్రిందులి సెక్సు జూలలో వున్న మృగాలు ప్రదర్శిస్తాయని, అడవుల్లో విచ్చలవిడిగా తిరిగే జంతువుల్లో చూడం అని జంతు శాస్త్రజ్ఞుడొకాయన వ్రాయడం నాకు తెలుసు. ఏది ఏమయితేనేం లెండి, సమాజంలో చాలా పెద్దమనుషులుగా చెలామణీ అయ్యేవాళ్ళు కొందరూ, అలా కానివాళ్ళు కొందరూ, కుప్పంకొద్దీ డబ్బున్నవాళ్ళు కొందరూ, అది లేని వాళ్ళు కొందరూ సామాన్యమైన లైంగిక సంబంధాలంటే మొహం మొత్తిపోయో, లేక యీ బ్లూ సెక్సెలా వుంటుందో చూద్దామనో మొదలు పెట్టారు వాటిని. పాశ్చాత్య దేశాల్లో వీటిని విచ్చలవిడిగానూ, బాహాటంగానే సప్లై చేస్తారట. మనది పవిత్రభూమి, కర్మభూమి. పుణ్యభూమి కనక కొంచెం ముసుగు వేసుకుని, స్మగుల్ చేయించుకుని గుప్తంగా కొనుక్కుని చూస్కుని కుతి తీర్చుకుంటుంటారు. కాగా, నే చెప్పొచ్చేదేమిటంటే మేం బొంబాయిలో వున్న ఆ వారంరోజుల్లోనూ మాకు నాలుగు బ్లూ ఫిలిమ్స్ చూపించాడాయన స్నేహితుడు. అప్పట్నుంచీ ఈయనకి యీ అవసవ్యపు సెక్సంటే మోజు. నాకేమో రోత. ఎంత మనసు తిప్పుకుందామన్నా నావల్ల కాలేదు. నేనేదో తన్ని పెద్దవ్యష్టగా చూస్తూ, నాకుమాత్రం సరైన సంస్కారం వుండదనుకుంటున్నానని ఆయన అనుమానం. దాంతో మా పోట్లాటలన్నీ మొదలవుతాయండి..."

"ఆయనకి అలాంటి పన్లు చేసే స్త్రీలెవ్వరితోనూ పరిచయం లేదా ?"

"అనుసరించే స్త్రీలతోనూ పరిచయం లేదండి"

"పోనీ బజారు మనుషులెవరూ దొరకరా ?"

"అబ్బే, ఆ మనిషికి నాచేతే అలాంటి పన్లు చేయించాలని పట్టుదల. అలాగనే వ్రతం పట్టారు. ఆ ప్రయత్నమే నాల్గేళ్ళుగా జరుగుతోంది. అందుకే నాల్గేళ్ళుగా నేను దెబ్బలు తింటూ వస్తున్నాను"

"మీకెక్కడంలేదా ?"

"లేదేం. ఆ మనిషిని కత్తిపీటవేసి నరికేద్దామనిపిస్తుంది. కానీ నేను జైలుకెళ్ళి కూర్చుంటే నా పిల్లలేమైపోతారండి ?"

"విడాకులిచ్చేస్తాను మీరు కోరినట్లు చేసేదాన్నైపోతేనా చేస్కోండన్నాను. కానీ ఒప్పుకోడే. ఈ భారత దేశంలో బ్లూసెక్సు తెలిసిన మర్యాదగల ఆడదెవత్తే దొరుకుతుందే నాకు. చూసి నేర్చుకోవాల్సిందేకాని అంటారు. పోనీ అమెరికాకో, ఫ్రాన్సుకో వెళ్ళి మనవాళ్ళలోనో, వాళ్ళవాళ్ళలోనో అలాంటి వాళ్ళెవరైనా దొరుకుతారేమో చూస్కోండి అంటే అంతదూరం ఎందుకే వెళ్ళడం, మనం ఇన్ని నేర్చుకుంటున్నాం, ఇది మాత్రం ఎందుకు నేర్చుకోకూడదూ అంటారు.

'అంటే ఇతనికి ఈ జబ్బు పెళ్ళికాక ముందు నుంచేవుండి వుండాలే. మిమ్మల్ని ఆ దార్లోకి తేవాలనే ప్రయత్నంలోనే బొంబాయి తీస్కెళ్ళి వుండచ్చేమో'

"కావచ్చు"

"పోనీ, మీరే విడాకు లిచ్చెయ్యొచ్చు కదండీ"

"కుదరంది, నేను పేద యింట్లోంచి వచ్చిందాన్ని, నా చిన్నప్పుడు మా వాళ్ళు రోజుకో పూట పస్తుండే వాళ్ళు, నాకు కట్నకానుక లిచ్చి పెళ్ళి చెయ్యగల తాహతు లేని వాళ్ళు మావాళ్ళు. అలాంటి పరిస్థితుల్లో ఈ మనిషి నన్ను అడిగి, కాని కట్నం అక్కర్లేదని కోరి చేస్కున్నారు పెళ్ళి చేస్కోక ముందే ఉద్యోగం చెయ్యనని నా చేత వాగ్దానం చేయించుకున్నారు. మొగుడూ పెళ్ళాం ఉద్యోగాలు చేసి, ఇళ్ళకొస్తే పిల్లలు సరిగ్గా పెరగరని, కుటుంబం కుంటు పడుతుందని వాదించారు. మా కుటుంబానికి దివ్యంగా జరిగేట్లు తానే సంపాదించగల నన్నారు. నేనూ ఒప్పుకున్నాను. ఉద్యోగం వెతుక్కోలేదు. ఈ చిత్రవధ మొదలయ్యాంతర్వాత, ఒకటి రెండుసార్లు రహస్యంగా ఉద్యోగం కోసం ప్రయత్నించడం జరిగింది. ఉద్యోగాలేం దొరక లేదు సరికదా, ఆ సంగతి ఈయనకి తెలిసి ఓసారి ముంజేతి ఎముక విరిచేశారు. ఆరు వారాల పాటు ప్లాస్టరు వేయించుకు తిరిగాను. నాకేం పరవాలేదు. నేను చావాలంటే చచ్చిపోతాను. కానీ, నా పిల్లల బతుకేం ఎలాగండీ ?' అంటూ ఏడుస్తోంది కాంతమ్మ.

"విడాకులిచ్చినప్పుడు కోర్టువారు భరణం యిప్పిస్తారండీ" అన్నాన్నేను.

"విడాకులంటూ నీకిస్తే, నీకేభరణం యివ్వాల్సిన అవసరం లేకుండా నేను వెంటనే ఉరేసుకు చచ్చిపోతానేవ్ అంటారండీ" అంది కాంతమ్మ ఏడుస్తూనే.

"పోనీ ఇతన్ని ఏ డాక్టరు దగ్గరకన్నా తీస్కెళ్ళి పరీక్ష చేయించక పోయారండీ" అన్నాన్నేను.

"ఆ ఆలోచన నేను చాలాసార్లే చేశానండి. కాని, డాక్టరు పేరు చెప్తేనే మండి పడతారండి. నాకేం జబ్బులేదే. ప్రపంచంలో అన్నీ సవ్యంగా జరుగుతున్నాయ్. ప్రతి ఆడదీ పతివ్రతే అనుకునే నీలాంటి అజ్ఞానులకి జబ్బుకాని, రోజుకో సవాలక్ష మంది రోగిష్టి మనుషుల్ని చూసే నాకేం జబ్బు లేదని వాదిస్తారు. ఏం చెయ్యను చెప్పండి ?"

"మీరు చెప్పేదంతా వింటుంటే, ఈ పెద్దమనిషి ఎప్పుడో మిమ్మల్ని ప్రాణంతో వుండగానే ఏ కిరసనాయిలో పోసి కాల్చేస్తాడని నాకు భయంగా వుందండి. అలాగే కనక జరిగితే అప్పుడు మాత్రం మీపిల్లలు అనాథలైపోరటండి. నన్నడిగితే మీరు విడాకులిచ్చి ఇతన్ని వదిలించుకోడం తప్ప మరొకమార్గం తోచటం లేదండి."

"ఆభయం నాకూ లేకపోదండీ.... ముంచుకుపోతేనుయ్యి, వెనక్కెళ్తేగొయ్యి ఏంచెయ్యాలో తెలీకుండా వుంది...."

తలుపు చప్పుడైంది. వారగా వున్న వీధితలుపు తోసుకుని రజనీకాంతుడు లోపలకి వచ్చాడు. వస్తూనే నావేపుచూసి ఏమండోయ్, ఇంకా మీ ఆడవాళ్ళ మాటలు అవలేదా, అని నవ్వి, వాళ్ళావిడ వైపు చూసి, 'ఇదేమిటి కాంతా, ఈవిడెవరో మనింటికి పిలవని పేరంటంలా వచ్చి నిన్ను ఏడిపించి వెళ్తోందా ? ఏమండోయ్ మా ఆవిడకి భూదేవికున్నంత శాంతం, మేఘాలకున్నంత సానుభూతి, ఏ జాలి కథవిన్నా భోరున ఏడుస్తుంది. మీరుగాని ఏతెలుగు సినిమా కథన్నా చెప్పారేమిటి?" అని మళ్ళీ నవ్వాడు. తిరిగి తనే "మీరొచ్చిన హడావుడిలో నా బ్రీఫ్‌కేసు మర్చిపోయి ఆఫీసుకెళ్ళిపోయాను. తీరా వెళ్లాక మళ్ళీ యింతదూరం రావాల్సొచ్చింది అంటూ బెడ్‌రూం వైపు వెళ్ళి బ్రీఫ్‌కేసుతో బయటకు వచ్చి వీధిలోకి వెళ్ళిపోయాడు రాక్షసుడు.

చాలా సాదా మనిషిలాగా ప్రవర్తించాలనే అతని ప్రయత్నం కొట్టొచ్చినట్టు కనిపిస్తూనేవుంది. ఆ మనిషిని చూసిన కాంత ముఖంలో భయం, శరీరంలోని వణుకు కనిపించని కాళ్ళతో నా వంటి నిండా పాకి నాకు గగుర్పాటు కలిగించి.

కాలిని అని నాతో చదువుకున్న ఒకమ్మాయి మిస్. కాళిపిరెడ్డి, బి.ఏ. ఎల్.ఎల్.బి. అని బోర్డు పెట్టుకుని ప్రాక్టీసు చేస్తోంది. ఆవిడ అశోకనగరలో వుంటుంది. అమధ్య కలిసినప్పుడు సివిల్ లిబర్టీస్ కౌన్సిల్ తరఫున కొన్ని కేసులేవో చేపట్టినట్టు, ఎవరికన్నా అవసరమొస్తే తనను కలవమని చెప్పమని కార్డు

యిచ్చింది.

కాంతను కలిసాక రిక్షా ఎక్కి కాలిని ఉండే యింటికి వెళ్ళాను. బయట బోర్డు చూసి యిల్లు గుర్తుపట్టి రిక్షా దిగి, రిక్షాని డబ్బులిచ్చి పంపించేసి లోపలకు వెళ్ళాను. కాలిని కోర్టు కెళ్ళిందని, ఓ గంటలో వస్తుందని అంటే, అక్కడే వున్న బట్టల షాపుకి వెళ్ళి ఓ చీర కొనుక్కొని, ఆ తర్వాత హోటల్‌కి వెళ్ళి ఓ దోసె తిని, కాఫీ తాగి నడుచుకుంటూ మళ్ళీ కాలిని ఆఫీసుకి వెళ్ళాను.

కోర్టు నుంచి వచ్చిన కాలిని, ఇంటి ముందు గదిలో వున్న ఆఫీసులో టేబిల్ దగ్గర కూచ్చుని, కాఫీయో టీయో తాగుతోంది. నన్ను చూసి గుర్తు పట్టి, నవ్వుతూ లోపలికి పిలిచింది.

"ఏమిటి సంగతి? - ఈ రోజు మీ బాంకు దివాలా తీసిందా" అని కుశలం కనుక్కున్నాక కుర్చీ చూపించి, నాకూ ఒక టీ తెమ్మని పని మనిషికి పురమాయించి, చెప్పు అన్నట్టు కనుబొమ్మలు ఎగరేసింది.

టీ తాగుతూ కాంత వృత్తాంతం అంతా కాలినికి చెప్పాను.

"తమాషాగా వుందే, మన దేశం ముందు కెళ్తోందని విన్నాను. అమెరికాలో వున్న మన సోదరులు కొందరు ముక్కుకు తాడేసి తమ మాతృభూమిని ఎగ లాక్కెళ్తున్నారని అప్పుడప్పుడూ పేపర్లలో చదువు తున్నాను. నాగరికులు బ్లూ సెక్స్ సినిమాలు చూస్తారని, అందులో కొందరు బ్లూ ప్రయోగాలు చేస్తారని కూడా విన్నాను. అయితే మన వివాహ వ్యవస్థ మీద్దే యిదాడి జరుగుతోందని అనుకో లేదు' అని మళ్ళీ "ఈ కేసు చేపట్టితే చేతినిండా పని" అని భుజాలు చరుచుకుంది కాలిని.

"అవిరనీకు ఏ కేసం యివ్వలేదు" అన్నాను నేను.

"పరవాలేదు. తోటి ఆడది. ఆదివి లాంటి భారత సంస్కృతిలో చిక్కుకుని మొగుడనే వన్య మృగం పంజా దెబ్బ తింటోంది. మరో దబ్బున్న దేశ భక్తుడెవడి దగ్గరవ్నా రెట్టింపు మొత్తం వసూలు చేసేస్తావ్ అనికన్ను కొట్టి నవ్వింది కాలిని.

'శభాష్, అదీ స్పిరిట్! అని నేను భుజం తట్టాను.

"అవిద్నోసారి యిక్కడకి తీసుకురా" అంది కాలిని.

"అవిత యిక్కడి కొస్తే రాక్షసుడు చంపేస్తాడేమో అన్నాను.

అయితే మనమే లంకాపురికి వెళ్దాం అంది కాలిని.

మా యింట్లో దాటుగా కాలినికి కాంతికి కలుసుకునే ఏర్పాటు చేశాను.

"నాకేం వివాహ వ్యవస్థంటే కోపం లేదు." అంది కాలిని 'నేనుకూడా ఇంకా అంత వరకూ పోలేదు' అని కాంత నవ్వింది.

"అప్పుడప్పుడు ప్రతి వ్యవస్థా ప్రకోపించడం, వికటించడం జరుగుతుంది. పావురాలు తేగలాతాయ్"

మళ్ళీ నవ్వింది కాంత.

"సంపాదన లేక స్త్రీలు చాలామంది ముదనష్టపు కాపరాలు చేయడం నేనెరుగుదు. చాల మటుకు కాపరాలు మొగుడు పెళ్ళాం మధ్య ఎంతో అవగాహన కుదిరాక సర్దుకు పోతాయ్. కానీ మీ సంసారంలో ఆ ఆశ నాకేం కనిపించటం లేదు."

"నాకూ లేదు."

"మరయితే విడాకులకే దరఖాస్తు పడేద్దాం."

నేను విడాకుల కోసం కోర్టు కెళ్తే నా మొగుడు నన్ను చంపేస్తాడు. లేదా విడాకులు సంపాదించి, భరణం కోరితే తను దస్త్రం అంటున్నాడు. ఏ విధంగా అయినా నా పిల్లల నాశనం అయిపోతారు.

"నువ్వు విడాకులొద్దనుకుని, చిత్రవధ ననుభవిస్తూ బ్రతికితే, అది చూస్తూ పెరిగిన నీ పిల్లల మనస్సులు వక్రించి వాళ్ళు చెడిపోయే అవకాశం వుంది. నీ కొడుకు మరొక రజనీ కాంతుడైతే? నీ కూతురు ఈ బాధ భరించ లేక ఏ విషమో తాగేస్తే ఏం చేస్తావ్?"

కాంత ఏడుస్తోంది.

"నా మాట విను. నాకే మీ ఫీజు అక్కర్లేదు. నీ పిల్లలు నువ్వూ నాశనం కాకుండా వుండే విడాకుల పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దాం. ఈ నరకం నుండి బయట పడుదువ్ గాని..."

ఈ విధంగా కాలిని నాలుగైదుసార్లు కాంతను కలిసి చివరికోరోజు ఆమెను ఒప్పించి విడాకుల దరఖాస్తు మీద సంతకం చేయించింది.

విడాకులకు కోర్టుకెళ్ళిందని తెలిగానే కాంతకు ఉన్న ఒకే ఒక్క అన్నగారొచ్చి మొగుడితో సర్దుకుపోక నీకిదేం పోయే కాలమే అని చెల్లెల్ని మందలించబోయాడు కాంత అతన్ని విదిలించి వేసింది. దరఖాస్తు వేసిందని తెలిసిన రోజున రాక్షసుడు కాంతను చంపేస్తానని మా యింటి కొచ్చి నన్ను బెదిరించాడు. ఆరోజునుంచి కాంతని, పిల్లల్ని మాయింట్లోనే వుంచుకుని, యిరవై నాలుగు గంటలూ ఓ గూర్ఖాని కాపలా పెట్టాను. రజనీకాంతుడు కాంతకి ఉత్తరాలు రాసేవాడు. ఎవరెవర్నో కబుర్లు పంపేవాడు. తనదగ్గర కొచ్చేస్తే మళ్ళీ ఎప్పుడూ హింసించనని వాగ్దానాలు రాసేవాడు. అయితే యిక కాంతమాత్రం తిరిగి మనసు మార్చుకో లేదు.

రజనీకాంతుడు కోర్టులో మళ్ళీ మళ్ళీ వాయిదాలు వేయించుకుని మూడురోజుల్లో పూర్తవాల్సిన కేసు ఏడాది పాటు లాగించాడు.

ఏలాగైతేనేం, ఏడాది గడిచాక కేసు ముగిసింది.

-కాంతకు, రజనీకాంతరావుకు విడాకులు గ్రాంట్ చేస్తున్నట్లు,

-రజనీకాంతుడు చేస్తున్న ఉద్యోగం కాంతకు యివ్వాలని యిన్స్యూరెన్సు కంపెనీని కోర్టువారు ఆదేశిస్తున్నట్లు.

-రజనీకాంతుడికి వేరే ఏదన్నా ఉపాధి దొరికేవరకు అతనికి నెలకి 500 రూపాయలు కాంత చెల్లించేట్లు.

-రజనీకాంతుడు తీర్పు ఇయ్యబడిన మూప్పయి రోజుల్లో మానసిక వైద్యుడి దగ్గరకి వెళ్ళి పరీక్ష చేయించుకోవలసి వున్నట్లు.

కోర్టువారు నూటయాభయి పేజీల మేరకు తీర్పు యిచ్చారు.

అది విన్న రజనీకాంతుడు పై కోర్టుకు అప్పీలుకెళ్ళాడు. మరోఏడాది పాటు కేసు హైకోర్టు, ఆ పైన సుప్రీంకోర్టు చుట్టూ తిరిగాక చివరికి క్రిందికోర్టు తీర్పునే సమర్థించడంతో రాక్షసుడు ఎడ్రసుకూడా వదలకుండా ఆ వూరు వదిలి వెళ్ళిపోయాడు.

(ఇంతదాకా వచ్చేసరికి తెల్లవారిపోయి నాతో యీ కథ చెప్పినవారికి వచ్చినకంచెరిగిపోయి మెలకువ వచ్చేసిన కారణాన యీ వృత్తాంతం యింతటితో ఆగక తప్పదు. —రచయిత)

ఇంచుమించు పదిహేనేళ్ళ తరువాత నేను మళ్ళీ 'శకుమేధం'లో కథలు వ్రాయడం మొదలుపెట్టాను. వ్రాయడానికి నాకు stimulus కల్పించిన అనేక కారణాలలో 'తెలుగు జ్యోతి', దాని సంపాదకులుగా మీరు కూడా ముఖ్యమైన కారణాలని నేననుకుంటూంటాను — సి.యస్.మూర్తి.


## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

## R. V. YERRAMILLI, M.D.

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

# పరువా-మరోటా

ఆరున్నరడుగుల సూరపరాజుగారి కెదురుగా అరవైతాళ్ళ ఎత్తులో అవమానం నిలబడుంది. సదరు అవమాన కారణం. పాలేరుచేతిలో పలుపుతాడుతో బంధించబడి వుంది ఓగేదె. ఆఅవమానాన్ని ప్రత్యక్షంగా భరించిన కన్నకూతురు. గోడకి జేర్లబడి తలవంచుకుని నిలబడుంది. రాజుగారి బారు మీసాల కింద. ఆ రంగుళాల చుట్ట-శ్రేష్ఠమైన లంకపుగాకు చుట్ట- వెలగడానికి భయపడుతున్నట్టుగా వుంది. చూర్లో కట్టిన గూట్లో పిచికలు కూడా చప్పుడు చెయ్యడం మానేశాయి. చెట్ల మీద ఆకులుకూడా కదలడమా. మానడమా అన్నట్టుగా కదుల్తున్నాయి. సాలలో ఆవులు. గేదెలు కూడా పాలేరు చేతిలో పలుపుతాడుకి కట్టబడున్న పశువు కేసి నిగసనగా చూస్తున్నాయి. సదరు పశువు ముట్టె కిందికి వంచి. సూరపరాజుగారికేసి బితుకు బితుకుమని చూస్తోంది.

పైన విశదీకరించిన దృశ్యకావ్య మంతా సూరపరాజుగారింట్లో దొడ్ల సావిట్లో జరుగుతోంది.

సూరపరాజుగారికి అపురూపంగా కూతురుపుట్టి. పెరిగి పెద్దదయింది ముద్దబంతి పువ్వులా. ఆ ముద్దబంతి పువ్వుని మూడూళ్ళవతల. మూడొందల ఎకరాలకి ఏకైక వారసుడయిన సుబ్బరాజుకిచ్చి పెళ్ళి చేసారు

పెళ్ళెలా చేసారని: ఎనిమిదొందల ఎకరాల సుక్షేత్రానికి అధిపతై. ఇద్దరు జమాజెట్టీల్లాంటి కొడుకుల తరవాత. మూడు తరాలు దాటాక. ముచ్చటగా పుట్టిన ముద్దుగుమ్మకి ఎంత ఘనంగా చెయ్యాలో అంత ఘనంగానూ చేసారు. అయిదు రోజులు ఊరు ఊరంతటికీ సంతర్పణే.

నాలుగు వీధులు కలుపుతూ పందిరేసి. నలభై ఊళ్ళ నుంచి బంధువుల్ని పిలిపించి. నాలుగు ఊళ్ళకి వినిపించేలా బేండు మేళం పెట్టించి. రాజమండ్రం రంగసాని బృందంతో మేజువాణీ ఏర్పాటు చేయించి ఘనంగా ఘనాతి ఘనంగాపెళ్ళిచేసారయ్యా సూరపరాజుగారు వారి ఏకైక పుత్రికా రత్నానికి. ఆ తరవాత. కూతురికి సారె పెట్టి అంపకం పెట్టారయ్యా. పెళ్ళి ఎంత ఘనంగా చేసారో. సారె కూడా అంత ఘనంగానూ ఏర్పాటు చేసారయ్యా. నాలుగొందల కావిడి పట్టెమంచం. పట్టు పరుపులు. అరణపు దాసీ మొదలైన వన్నిటితో పాటు మాంచి గేదెని కూడా పంపారయ్యా. అదేనయ్యా....అదే ఈ తంటా తెచ్చింది. అదేనయ్యా-సాటి రాచకులంలో తల వంపులు తెచ్చింది. అదేనయ్యా-మూడు తరాల తపస్సైన ముద్దు గుమ్మని-అందులోనూ కాళ్ళ పారాణి తడి ఇంకా ఆరని కొత్త పెళ్ళికూతుర్ని-అడుగు పెట్టడంతోనే అత్తవారింట్లో తల వంచుకునేలా చేసింది. అదేనయ్యా- పెళ్ళి విస్తళ్ళవాసన వూరినింకా వదలక ముందే ఊర్లో తన పరువుని. పొరుగూర్లో తన ఊరి పరువుని నట్టేట ముంచింది. అదేనయ్యా- అదే ఆ అరణపు గేదె.

సూరపరాజుగారికి మా చెడ్డకోపమొచ్చింది. చుట్ట నోట్లోంచి తీసి తుపుక్కున ఉమ్మేశారు. "ఎదవకానాని.... ఎదవకానా"అన్నారు గట్టిగా. సదరు ఎదవ కానైన గేదె ముట్టెని నేలకేసి పూర్తిగా వొంచేసింది.

"దాన్ని తిడితే లాభమేటి. నోరులేని గొడ్డు. ముందు సంగ తాలోచించండి"అంది రాజుగారి భార్య గుమ్మం లోపట్నుంచి.

సూరపరాజుగారు తల పంకించి ఓ సారి గేదె కేసి చూసి. కండువా భుజం మీద సర్దుకుని. మీసాలోసారి దువ్వుకుని వీధికేసి కదిలారు.

సూరపరాజు వచ్చేసరికి పెద్దాపురం కుర్చీలో కూర్చుని. ఆ వూళ్ళో హరికథ చెపుతున్న దీక్షితులుగారితో రఘువంశ ప్రాశస్త్యం గురించి ముచ్చటిస్తున్నారు పుల్లయ్యగారు.

పుల్లయ్యగారు.ఆవూరి బ్రాహ్మణ్యంలో పెద్దవారు. రెండొందల ఎకరాల ఏకాండీ చెక్కకి హక్కుదారులు. వేదం క్షుణ్ణంగా చదివినవారు. ఆ ఊరుమీద నుంచి వెళ్ళే యాత్రికులు పుల్లయ్యగారింట విస్తరి వెయ్యవలసిందే. ఆ చుట్టుపక్కలకి వచ్చిన పండితులుగాని. శాస్త్రవేత్తగాని ఎవరైనా సరే. పుల్లయ్యగారిని దర్శించడం ఆనవాయితీవారిని యధోచితంగా సత్కరించడం పుల్లయ్యగారి ఆనవాయితీ.

పుల్లయ్య గారికి. సూరపరాజు గారికి-ప్రమాదాలకి దారితియ్యని తగాదాలు' పంట కాలవల దగ్గర పొలం గట్ల విషయాల్లోనూ వున్నాయి అయినా మన్ననల విషయంలోనూ. మర్యాదల దగ్గర ఎవరూ ఎవరికీ తీసిపోని స్నేహమూ వుంది.

లోపలి కొస్తున్న సూరపరాజుగార్ని చూపి. "రండి. రండి బావగారు- వూరికే రారు" అన్నారు పుల్లయ్యగారు.

"నమస్కారం బావగారు. మా పెద్ద సిక్కొచ్చి పడిందండి. మనవూరి పరువే పోయిందండి" అన్నారు రాజుగారు.

"బావగారి కది అలవాటే గదండి" అన్నారు పుల్లయ్యగారు నవ్వుతూ

"వేళాకోళాని కేంలెండి. సంగతినండి మరి.మన విజయమ్మని పంపేటప్పుడు అరణంగా మన పెద్ద గేదెని పంపాము కదండి. అదే కొంప ముంచిందండి. రెండు తప్పేలాల పాలిచ్చే గేదేకదా. ఘనంగా వుంటుందని పంపావండి. పాలేరెదవలు సెప్పారు కాదండి. అది చూలుకేసిందని.

గేదె అక్కడికి రేత్రికి జేరిందండి. మన్నాడు పొద్దుట పాలు పితికారటండి. తప్పాలాకూడా నిండలేదంటండి".

"అరె"

"వినండి మరి.వియ్యంకుడుగారు లోపలికొచ్చి. 'తప్పేలాలు పాలేట్టులేవు. గంగాళాలు తేవలసింది." అని విజయమ్మకి వినపడేలా అన్నారటండి. మన విజయమ్మ సంగతి తెలుసు కదండి. కన్న తల్లికి పౌరుషం వచ్చిందండి కంటనీరు కనిపించకుండా అత్తగారితో సెప్పారంటండి. 'ఇంటికెళ్ళొస్తానని' అత్తగారు మాట్లాడలేదంటండి. తలూపారండి. అంతేనండి. గేదెని తోలుకురమ్మని మన పాలేరుతో సెప్పి మైసూరెడ్ల బండెక్కి వచ్చేశారండి"

"హన్నా ఎంతపని జరిగింది."

"అందుకనండి బావగారు.మనదగ్గరున్న గాడి గేదెని తవరివ్వాలండి. అది తీసుకుని విజయమ్మని తీసుకుని మేమే వెళ్తావండి. అవసరమయితే గంగాళాలు కూడా పంపిద్దామండి"అన్నారు సూరపరాజుగారుఆవేశంగా మీసాలు కదుల్తోంటె.

"అదీ పౌరుషమంటే" అన్నారు పుల్లయ్యగారు తలూపుతూ

"తవరు మరోలా అనుకోకండి. మన వల్లపు పొలంకింద నాలుగెకరాలు మన మద్దెన కొంచెం సికాగ్గా వుందండి. అది తవరికి రైటు సేయించేద్దావండి."

"ఛ. ఛ: అదేం మాట బావగారు. గొడవలు గొడవలే. స్నేహం స్నేహమే. మీ పసువొకటి మా పరువొకటీనా. ఇది మన పసువు. మన వూరి పరువూ కదండి. ఇందులో మరో విషయం జోడించకండి. సలక్షణంగా మన గేదెని తీసుకెళ్ళండి. విజయమ్మకి మేమిచ్చే కానుకండీ అది. రండి" అని సూరపరాజుగార్ని తీసుకుని గొడ్ల సావిట్లోకి వెళ్ళి పాలేరుతో చెప్పి. గాడి గేదెని. దూడనీ అప్పగించారు పుల్లయ్యగారు.

రాత్రికి రాత్రే గాడి గేదెని. దూడనీ వియ్యంకుల వూరికి తోలించి. చీకటుండగానే కూతుర్ని తీసుకుని మైసూరెడ్ల బండిలో అరటి పళ్ళ గెలలు వేయించుకుని. వియ్యంకుల వూరి చేరుకున్నారు సూరపరాజుగారు.

గాడి గేదె-సూరపరాజుగారి పసువులా దొడ్లసావిట్లో ప్రత్యేకంగా కట్టబడి వుంది. పాలేరు తప్పేలా తీసుకుని పాలు పిండటానికి బయల్దేరాడు.కొంచెంవెనకగా కబుర్లు చెప్పుకుంటూ. యథాలాపంగా అన్నట్టు పశువులశాలలోకి ప్రవేశించారు వియ్యంకుళ్ళిద్దరూ.

గేదెని చేపడమయ్యాక. పాలు పిండటం ప్రారంభించాడు పాలేరు. అతి తొందర్లోనే తప్పేలా నిండిపోయింది. పొదుగింకా నిండుగానే వుంది. మరో తప్పేలా తెప్పించారు. అదీ నిండటానికొచ్చింది.

సూరపరాజుగారు.వియ్యంకుడికేసి చూసి "పొరపాటయి పోయిందండి అమ్మాయి గారి సారెలో ఆడోళ్ళు గంగాళాలెట్టడం మర్చిపోయినట్టున్నారండి. వెంటనే పంపిస్తానండి"! అన్నారు తల కొంచెం పక్కకి వంచి.

వియ్యంకులు మొహం చాటు చేశారు నవ్వు కనిపించకుండా.

సూరపరాజుగారు కూడా మొహం గంభీరం చేశారు బారు మీసాల మధ్య నవ్వునీ. గర్వాన్నీ అణచిపెట్టి.

అఁయ్. మరి పరువాఁ మరోటాండి.

—భైరవయ్య





**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

**KIND OF A STORE**
**YOU HAVE BEEN WAITING FOR**
**WHERE QUALITY COSTS LESS**

§§§§§ SPECIAL SALES §§§§§

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

ఉగాది శోభ



అట్టమీది బొమ్మ:
చిత్రకారుడు: BY
తాడికొండ శివకుమారశర్మ
TADIKONDA SIVAKUMARA SARMA
PISCATAWAY, NEW JERSEY

# ప్రభవ

వేమూరి వేంకట రామనాథం
NAIROBI, KENYA.

ప్రభవా యెన్నటివో నీ
శుభ దరహాస ప్రసన్న శోభారేఖల్
విభవ ద్విగుణీ కృతముల్
నభస్సునవె క్రొత్త వెల్గులల్లను తల్లీ.

అరువది పడిలో నున్నను
నెఱసిన దొక్కటియు కురుల నీలిమ గనమే;
గఱుకౌ చాలిక యొక్కటి
స్ఫురియించదె నీ ముఖాంబు జోత్కర్షమునన్;

నీ సంచారానంతా
భ్యాసములో నిత్య యౌవనానశ్వరతల్
రాసులుగా విలసిల్లుట
జేసి, యసంఖ్యాక వర్ష సీమంతిని రో.

దుందుభి రుధిరోద్గారియు
నందెల రక్తాక్షి క్రోధనయు క్షయ వికృతిన్
చిందులు త్రొక్కుచు భువనా
క్రందనమును రేపి చనిరి గద నీ యక్కల్.

చిలుకల గోరింకలలో
కల గోవత్సములు హరిణ కన్యల తోడన్
కలహించుచు ఋష్యాశ్రమ
నిలయములకె సిగ్గు కూర్చు నిత్తఱి ప్రభవా.

ఆకలి కిఱిఱిన యశ్రుల
శోక స్పందనము లోన సుందర సన్న
శ్రీ కుసుమమ్ముల వెలార్చి
మూక రులిన్ దివ్య మహతి మ్రోయింపగదే.

ప్రజకును ప్రభుతకు, ప్రజకును
ప్రజకును, ప్రజకున్ పరార్థ భావన మధ్యనే
ఋజు సమతకు ప్రభ కట్టుము
ప్రజల హృదబ్జ ప్రసూన పంక్తుల తోడన్.

తొలి సంజల కులుకులు, కో
యిల జంటల వలపు జిలుగు, మృదుల లతాంత
మ్ముల చెలువము, నామని వె
న్నెల తలిరు టులంతి సొలపు నిన్నటి పైనన్.

ప్రతి తిప్ప అపూర్వమ్మౌ
గతి సంభ్రమణమ్మౌ చేయు కాలము గతిలో
నతి నూతన మా విశ్వ
ప్రతిమా స్మిత రేఖవమ్మౌ ప్రభవా అభవా.

మా కోనల నీ కోమల
రాకా దరహాస ఝురుల లావణ్యమ్మున్
సోకిన యన్నాళ్ళు హిత
శ్రీ కారుణ్యమ్ము పొంగ జేయుము ప్రభవా.

ఇక రాని రాక గద ధా
త్రికి, పిమ్మట నేడకో యదే పోకగదా,
ప్రకృతి యమర్చు బృహన్నా
టక రంగము పైని నీ నడల్ కొల్చినటుల్.

ఒక యేట నీ విలాసము
నకు, ముద్దుగ బ్రహ్మ యిడిన నామమ్మున కిం
చుక సార్థక్యముగా నిల
సుఖ కాంతి ప్రభవ మిమ్ము సొగసుగ ప్రభవా.

ప్రొఫెసర్ వేమూరి వేంకట రామనాథంగారు, గత మూడు సంవత్సరాలుగా నైరోబీ, కెన్యాలో ఐక్యరాజ్యసమితి తరఫున సలహాదారుగా పని చేసి యీ నెల 16న మళ్ళీ మన మధ్యకు విచ్చేస్తున్నారు. అక్కడ ఆయన సంస్కృతి అనే పత్రికకు సంపాదకులుగా పని చేశారు. గత 45 సంవత్సరాలుగా భారత దేశంలోనూ, అమెరికాలోనూ వివిధ Public Enterprise విషయము పై పరిశోధనలు సలిపి, పుస్తకములను ప్రచురించి ఎన్నో ఘనత వహించిన పదవులను చేపట్టారు. తెలుగు సాహితీ సాహిత్య రంగాలలో ఆయన ఎంతో సేవ చేశారు. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో పెక్కు కళా, సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించారు. పలు నాటకములను, పద్యకావ్యములను, కథానికలను, గేయ నాటక రూపకములను రచించారు. నైరోబీ తరువాత ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయములో పరిశోధన సలుపుతారు. తె.క.స. ఆయనకు స్వాగతం తెలుపుతున్నది.. కే.ర.

*****************************************************

TOUR PROGRAM OF "MANDOLIN" U. SRINIVAS, R. SUBBARAJU, A. KANYAKUMARI, S.V. RAJA RAO AND U. SATHYANARAYANA

*****************************************************

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 4/02 - 4/17 | | Canadian Tour | Mr. Venkataraman | (416) 467-1553 |
| 1. | 4/18 | Sat | Cleveland, OH | Dr. Sundaram | (216) 283-5162 |
| 2. | 4/19 | Sun | New Brunswick, NJ | Dr. R.K. Jonnada | (201) 267-1764 |
| 3. | 4/22 | Wed | Madison, WI | Mr. Swaminathan | (608) 233-0249 |
| 4. | 4/24 | Fri | Hartford, CT | Dr. Hema Chalam | (203) 272-1095 |
| 5. | 4/25 | Sat | Pittsburgh, PA | Mr. Hanumantha Rao | (412) 856-5661 |
| 6. | 4/26 | Sun | St. Louis, MO | Mr. Sharad Sathe | (314) 227-0445 |
| 7. | 5/1 | Fri | Salt Lake City, UT | Mr. Adusumilli | (801) 363-8302 |
| 8. | 5/2 | Sat | Memphis, TN | Dr. Prasad Duggirala | (901) 755-1274 |
| 9. | 5/3 | Sun | Tampa, FL | Dr. A.V.N. Rao | (813) 961-8733 |
| 10. | 5/8 | Fri | New Orleans, LA | Dr. R.K. Murthy | (504) 486-7656 |
| 11. | 5/9 | Sat | Houston, TX | Dr. Janardhana Reddy | (713) 488-6367 |
| 12. | 5/10 | Sun | San Francisco, CA | Mr. D.V. Sastry | (415) 992-1414 |
| 13. | 5/15 | Fri | Phoenix, AZ | Ms. Asha Gopal | (602) 992-5444 |
| 14. | 5/16 | Sat | Indianapolis, IN | Mr. Narayan Ojha | (317) 291-7264 |
| 15. | 5/17 | Sun | Los Angeles, CA | Mr. Anantha Reddy | (714) 552-6956 |
| 16. | 5/22 | Fri | Milwaukee, WI | Mr. Deshpande | (414) 228-1157 |
| 17. | 5/23 | Sat | Dallas, TX | Dr. V. Janardhana Reddy | (817) 325-6677 |
| 18. | 5/24 | Sun | Atlanta, GA | Mr. Krishna Akella | (404) 433-9308 |
| 19. | 5/29 | Fri | Denver, CO | Mr. Chalapathi Rao | (303) 593-8993 |
| 20. | 5/30 | Sat | Minneapolis, MN | Mr. Arun Kumar | (612) 483-3647 |
| 21. | 5/31 | Sun | Chicago, IL | Ms. Rani S. Reddy | (312) 627-0512 |
| 22. | 6/5 | Fri | Boston, MA | Dr. Meka Venkat Rao | (617) 862-6776 |
| 23. | 6/6 | Sat | Washington, DC | Mr. Sarma Tallapragada | (301) 972-3505 |
| 24. | 6/7 | Sun | Queens, NY | Mr. Venkaiah Dama | (718) 762-7173 |
| 25. | 6/12 | Fri | New York, NY | Dr. K.V. Rao | (718) 886-4647 |
| 26. | 6/13 | Sat | Poughkeepsie, NY | Dr. A. Nagarajan | (914) 297-4470 |
| 27. | 6/14 | Sun | Philadelphia, PA | Mr. T.N. Bala | (215) 446-2240 |

For more details: Please contact: Dr. K.V. Rao (718) 886-4647, Dr. R.K. Jonnada (201) 267-1764, Dr. Raja Rao Bandaru (201) 821-4268, Dr. Kidambi aghunathan (201) 463-0876.

Dear all members: **IMPORTANT**

WE WILL BE PUBLISHING A DIRECTORY OF ALL OUR MEMBERS BY THE 15TH OF JUNE, 1987. WE REQUEST YOU TO RENEW THE MEMBERSHIP BY APRIL 30, 1987 AND SEND US YOUR NAME, OCCUPATION, YOUR SPOUSE NAME AND OCCUPATION, YOUR ADDRESS, YOUR CHILDREN'S NAMES AND THEIR DATES OF BRITH. WE WILL BE MAILING THE DIRECTORIES BY JUNE, 1987. IF YOU DO NOT RESPOND QUICKLY WE ARE AFRAID THAT YOUR NAME WILL NOT APPEAR IN THE DIRECTORY. THANKS FOR YOUR COOPERATION. TFAS.......

జూన్ 15, 1987 కంతా మన సమితి సభ్యత్వపు పట్టిక ను ప్రచురించవలయునని మా కార్యవర్గము నిర్ణయించింది. ఏప్రెల్ 30, 1987 లోగా మీ సభ్యత్వపు రుసుములను చెల్లించి మీ పేరు, మీ కుటుంబ సభ్యుల పేర్లు, మీపిల్లల జన్మదినము, మీ యొక్క, మీ సహచారి యొక్క ఉద్యోగ వివరములు పంపండి. ఆ నాటికి చేరకపోతే మీ వివరములు పట్టికలో ప్రకటింపబడవు. మీ సహకారమునకు కృతజ్ఞతలు —— తె. క. స.

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________________
NO./STREET/APT.NO.
______________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________ ______________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
C/O Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.


LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES. WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# తెలుగు కళా సమితి

సమూత్సాహంతో సగర్వంగా సమర్పించు

# ప్రభవ ఉగాది వేడుకలు

# TELUGU FINE ARTS SOCIETY, INC.

proudly and enthusiastically presents

PRABHAVA TELUGU NEW YEAR DAY CELEBRATIONS

APRIL 4, 1987, SUNDAY, 3.30 P.M. at CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET
PISCATAWAY, NEW JERSEY, U.S.A.

3.30 గం॥ ఆహ్వానం: శ్రీ సి. శ్రీనివాస శాస్త్రి, సాంస్కృతిక ట్రస్టీ
వ్యాఖ్యాత, ప్రయోక్త: శ్రీ మహేష్ సలాడి
3.35 ప్రార్థన: శ్రీమతి ప్రభా రఘునాథ్
3.38 పంచాంగ శ్రవణం: శ్రీ వేదాల రంగాచార్య స్వామి
3.45 అధ్యక్షుని ప్రశంసాపత్ర బహూకరణ
శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ గారికి
శ్రీ రామకృష్ణ జొన్నాడ, అధ్యక్షులు, తె.క.స. గారిచే
3.50 నాట్యం: కుమారి గౌరి వీరుభట్ల
3.55 జతిస్వరం: కుమారి ఉషా రఘునాథ్
కుమారి పద్మప్రియ జొన్నాడ
4.00 కృష్ణాష్టకమ్: చి. రవిశాస్త్రి
4.03 పుష్పాంజలి: చి. శశికళా దయానిధి
4.08 కొలువైతివా: కుమారి పద్మప్రియ జొన్నాడ
4.20 నృత్యం: కుమారి శ్రీరేఖా దయానిధి
4.25 లలిత సంగీతము: కుమారి భవానీ పెమ్మరాజు
శ్రీ రామారావ్ పెమ్మరాజు తబలాపై
4.30 నృత్యం: కుమారి భారతీ ప్రియదర్శిని చిమ్మిరి
4.35 నృత్యం: కుమారి ఆశా అశ్వత్థనారాయణన్
4.40 పాట: కుమారి కళ్యాణీ మోహన్
4.45 నాటిక: "వెర్రి గారాబం".. మారిస్ కౌంటీ తెలుగు స్కూల్
చిరంజీవులు: కృష్ణ అట్లూరి, నవీన్ బల్లెం,
లతా బల్లెం, ప్రశాంతి రెడ్డి, ప్రణతి రెడ్డి,
విజయ పోతర్లంక, మధూలిక పాటిబండ్ల
5.00 "చాముండేశ్వరి", నృత్యం: కుమారి ఉషా రఘునాథ్
5.05 "ఓ రంగయ్యో, పూలరంగయ్యో": బృంద నృత్యం:
చిరంజీవులు రాధిక అక్కపెద్ది, లతా బల్లెం, లత చింతల
క్లైర్ మెక్‌డానా, క్రిస్టీనా మెక్‌డానా
5.10 నృత్యం: కుమారి సుమన దొడ్ల
5.15 నృత్యం: చి. పావని కల్లూరి
5.20 నృత్యం: చి. వాసుకి పసుమర్తి
5.30 నాటిక: "కలి పురుషుడు" - రచన: ఎర్రంశెట్టి సాయి
పాత్రధారులు: చిత్రగుప్త: శ్రీ ఎ.ఎస్. రావు; కింకరుడు: చి.
శిరీష్ సత్యనారాయణ; యముడు: శ్రీ ఎ. సత్యనారాయణ
శివుడు: శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ; జీవి 1: శ్రీ పరిహాసుల
రోబాట్; బ్రహ్మ: శ్రీ రావినూతల రమణారావు; విష్ణువు:
శ్రీ యర్రగుంట్ల రఘునాథరావు; మానవుడు:
శ్రీ తాడికొండ శివకుమార శర్మ
దర్శకత్వం, పర్యవేక్షణ: శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ
6.15 బహుమతి ప్రదానము
6.25 వందన సమర్పణ.. శ్రీ రాజారావు బండారు, కార్యదర్శి
6.30 విందు భోజనము

3.30 PM Welcome: Mr. C. Srinivasa Sastry
Cultural Trustee
MC: Mr. Mahesh Saladi
3.35 PM Prayer: Ms. Prabha Raghunath
3.38 PM New Year Forecasts: Mr. Vedala Rangacharya Swamy
3.45 PM PRESIDENTIAL RECOGNITION AWARD presented to MR. TANGIRALA LAXMINARAYANA by Mr. Rama K. Jonnada, President, TFAS
3.50 PM Dance: Ms. Gowri Veerubhatla
3.55 PM Jatiswaram: Ms. Usha Raghunath &
Ms. Padma Priya Jonnada
4.00 PM Krishnashtakam: Mr. Ravi Sastry
4.03 PM Pushpanjali: Ms. Sasikala Dayanidhi
4.08 PM Koluvaitivaa: Ms. Padma Priya Jonnada
4.20 PM Dance: Ms. Sri Rekha Dayanidhi
4.25 PM Light Music: Ms. Bhavani Pemmaraju
Mr. Rama Rao Pemmaraju on Tabla
4.30 PM Dance: Ms. Bharati Priyadarshini Chimmiri
4.35 PM Dance: Ms. Asha Aswathanarayanan
4.40 PM Song: Ms. Kalyani Mohan
4.45 PM Play: "VERRI GAARAABAM"- Morris County Telugu School: Participants:Messrs. Krishna Atluri, Navin Ballem, Lata Ballem, Prasanti Reddy, Pranati Reddy, Vijaya Potharlanka, Madhulika Patibandla
5.00 PM 'Chamundeswari' Ms. Usha Raghunath
5.05 PM 'Oh, Rangayo': Group Dance: Messrs. Radhika Akkapeddi, Lata Ballem, Lata Chintala, Claire McDonough, Christina McDonough
5.10 PM Dance: Ms. Sumani Dodla
5.15 PM Dance: Ms. Pavani Kalluri
5.20 PM Dance: Ms. Vasuki Pasumarti
5.30 PM Play: "KALIPURUSHUDU" - By Yerramsetti Sayi
Chitragupta: Mr. A.S. Rao; Kinkara: Mr. Sirish Satyanarayana; Yamudu: Mr. A. Satyanarayana; Sivudu: Mr. Tangirala Laxminarayana; Jeevi 1: Mr. Parihasula Robot; Brahma: Mr. Ravinootala Ramana Rao; Vishnu: Mr. Yerraguntla Raghunatha Rao; Manavudu: Mr. Tadikonda Sivakumara Sarma
Direction: Mr. Appajosyula Satyanarayana.
6.15 PM Award Presentations
6.25 PM Vote of Thanks: Mr. Raja Rao Bandaru, Secy.
6.30 PM DINNER

---

తెలుగు కళా సమితి మీకూ, మీ వాళ్ళకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు, భవిష్యత్తులో సుఖ సంపత్తులు, చేకూరాలని కోరుతున్నది.

TFAS WISHES YOU AND YOURS A HAPPY NEW YEAR AND ALL PROSPERITY IN THE YEARS TO COME.

ANSWER TO THE LAST MONTH'S QUESITON OF THE MONTH ( PAGE14 OF 3/87ISSUE.

Q. What are the average life spans of a $1.00 bill and a Rs. 1.00 note (India)?

A. According to the US Treasury Department, the average lifespan of a dollar bill is $1\frac{1}{2}$ yrs. and according to the Reserve Bank of India, the average lifespan of an one rupee note is SIX months.

........................................................................

QUESTION OF THE MONTH (Ans. in next mth. issue.)

Q. What are the maximum and minimum number of months that can have "Friday, the 13th" in a single calendar year??????

........................................................................

<u>సంగీతమూర్తిత్రయ దినోత్సవము - మార్చి 14, 87</u>

న్యూ బ్రన్స్విక్ లోని కుక్ కాలేజ్ కాంపస్‌లో మన సమితి తెలుగు సంస్కృతీ కేంద్రపు సహకారంతో జరిపిన సంగీత మూర్తి త్రయ దినోత్సవము చక్కగా జరిగింది. పొద్దునే ఠంచన్‌గా 9.30 గంటలకు శ్రీ రామచంద్రుల వాణీప్రసాద్ శాస్త్రి గారి చే త్రిమూర్తుల పూజ జరిగింది. ఆపైన పలు గాయనీ గాయకులు దీక్షితార్ కృతి "వాతాపి గణపతిం భజే" తో విఘ్నేశ్వర ప్రార్థన గావించి, త్యాగరాజస్వామి వారి పంచరత్న కృతులైన పిదప శ్రీ శ్యామశాస్త్రి గారి కామాక్షీ స్వరజతి తో సంగీత త్రిమూర్తుల ప్రార్థన గావించారు. ఆ వెనుక సుమారు 20 మంది బాలబాలికలు కీర్తనల నాలాపించారు. చిరంజీవులు: Nithya Srinivasan, Ganesh Ramanarayanan, Anup Kauta, Usha Raghunathan, Mohan Gurunathan, Nithya Ramanan, Jyothi Dasika, Lalitha Narayanaswamy, Leena & Aruna Krishnan, Madhuri Roy, Aravind Ramakrishnan, Anupama Gopalam, Bhavani Penmaraju మొదలగు వారు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనములయిన పిదప "శ్రీ త్యాగరాజ వైభవ" మను గాన రూపక కార్యక్రమములో శ్రీమతి Alivelu Manga Sastry గారి పర్యవేక్షణలో శ్రీమతులు LAKSHMI KALLURI, LAKSHMI KARRA, ALIVELU MANGA SASTRY, KUMARI AKHILA SASTRY, G.S. SASTRY (MRIDANGAM), Sri SRINIVAS (VEENA) పాల్గొన్నారు. ఆ వెనుక పెద్దల గాన కార్యక్రమములో GOMATHI SUNDARAM, VATSALA GABBUR, SIMANTINI KAUTA, PRABHA RAGHUNATHAN, KALPAKAM RAO KOTHAMASU, LEELA RAMANADHAM, KAMESWARI & VIJI ANANTARAMAN, KANTA BALASUBRAMANIAM, UMA ROY, RAJI & KAMALA NATARAJAN, LEELA RAMANADHAM, KALPANA IYENGAR, SRI RAMAKRISHNAN గారలు పాల్గొన్నారు. కార్యక్రమము ఎంతో బాగుందని పలువురూ మెచ్చుకున్నారు. అనుకున్న సమయంలోనే కార్యక్రమము ముగిసింది. శ్రీమతి LAKSHMI VANGURI కార్యక్రమమును ప్రారంభించగా, డా. రామకృష్ణ JONNADA వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమమునకు వ్యాఖ్యాతగా కుమారి USHA RAGHUNATHAN వ్యవహరించింది. ఎందరో మహానుభావులు - అందరికీ వందనములు.

---

తె.క.స. నిర్వహించు ఉగాది కథల పోటీ యివ్వబడు బహుమతులకై చందాలు కావాలి. మీకు తోచిన విరాళమును మన కోశాధికారిణికి పంపించండి. —— కి.ర.

Century 21
ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422
REALTOR MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

LAKSHMI VADAPALLI, M.D.

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

INTERNAL MEDICINE

AND

DIABETES

at

1950 Highway 27
NORTH BRUNSWICK, NEW JERSEY 08902

Office Hours By Appointment
Telephone (201) 821-0873

**NEWS:**

1. PADMINI INSTITUTE OF FINE ARTS is presenting a Dance Drama of SIDDHARTAHA (the story of Buddha) on Sunday, May 3rd, 1987 at 6 PM at QUEENSBORO COMMUNITY COLLEGE - Bayside, New York. Several of our members' children are also participating. YOUR PARTICIPATION IS REQUESTED. Donation: $25, $15 and $10. For Info: (212) 986-3997, (516) 621-2167, (914) 359-8302, (718) 657-8731, (201) 664-8541, (201) 254-4539. College at Springfield Blvd. & 56th Avenue. Take Springfield Blvd. North exit on LIE.

---

2. మార్చి 13, 1987 న ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జున సాగర్ లో శ్రీ బి.రాధాకృష్ణమూర్తి (మన కార్యదర్శులు డా: బండారు రాజారావుగారి సోదరులు) హఠాత్తుగా గుండెపోటు వల్ల మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాము. వారి ఆత్మకు శాంతి సమకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సంతాపము తెలుపుతున్నాము ................. తె.క.స.

---





# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.



*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

◇ **Checking and Savings Accounts (at New York Branch)**

◇ **Certificates of Deposit including Euro dollar deposits**

◇ **Remittance Facilities**

◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326




DON'T BLAME ME FOR THE HIGH PRICES! I AM JUST FOLLOWING HIS ADVICE

BABI, NEW JERSEY.

"నీ భార్యా, నువ్వూ చిలకా గోరింకల్లా కలకాలం కలిసిమెలిసి కాపురం చేస్తారు బాబూ!" అన్నాడు జ్యోతిష్యుడు కామేశ్వర్రావుకి చేయిచూసి చెబుతూ.

"ఏమయ్యా! మేము నీకళ్ళకు పక్షులుగా కనబడుతున్నామా ఏంటి?" కస్సుమన్నాడు కామేశ్వర్రావు.

—కొమ్మినేని ప్రసాద్, గుంటూరు

"ఏమ్మా! ఆ గంగులు పచ్చి గజదొంగ అని తెలిసి కూడ అతన్ని ఎందుకు పెళ్ళి చేసుకున్నావు?" అడిగాడు తండ్రి బాధగా కూతుర్ని.

"ఏం చెయ్యను నాన్నా! నన్ను ప్రేమించిన ఇద్దరే ఇద్దరు- ఓ రాజకీయనాయకుడు, ఓ గజదొంగ - అందుకే నేను రెండవ వ్యక్తిని ఎన్నుకున్నాను" అంది కూతురు.

"ఏరా సుందర్! నీ ప్రియురాలు చంచలతో పార్కుల్లోనూ, సినిమా హాలుల్లోనూ ఎప్పుడూ కనిపించేవాడివి. ఇప్పుడలా కనిపించడం లేదు. కొంపదీసి నిన్ను వదిలేసి వేరేవాడిని పెళ్ళి చేసుకుందా?" అడిగాడు రమేష్ మిత్రుడ్ని.

"అదేం కాదులే! ఈమధ్యనే మేమిద్దరం పెళ్ళి చేసుకున్నాం" అన్నాడు బాధగా రమేష్.

—జి. శంకర్‌బాబు, హైదరాబాద్


**WITH BEST COMPLIMENTS FROM**

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300



(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

**OBSTETRICS AND GYNECOLOGY**

BY APPOINTMENT

**330 Livingston Avenue**
**(Professional Building)**
**New Brunswick, NJ 08901**



**Krishna M. Vempaty**

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

Hindu Religion

# NĀRĀYANA KAVACHAM

Dr. Venkat N. Kanumalla
Flushing, New York

Nārāyana Kavacham (the protective armour of Lord Nārāyana, spoken of as identical with Him) is from the sixth canto of Srīmad Bhāgavatam and was given to Indra (the King of the Heavens) by his one-time priest Viswarupa (son of Twasta and who replaced Brihaspati temporarily) so that Indra can eliminate the demon Vritra.

Let a devotee desirous of pleasing the supreme Lord Nārāyana, finish his bath and other purificatory rites like sandhyavandana. Do Āchamana (Kesava, Nārāyana, Mādhava and sip water three times), sit facing north with Pavitra (Kusagrass on ring finger) and do Anganyāsa and karanyāsa (consecrating and purifying the hands, fingers, heart, mind, face and the whole body) with the sacred mantras like "ŌM NAMŌ NĀRĀYANĀYA; ŌM NAMŌ BHAGAVATĒ VĀSUDĒVĀYA AND ŌM VISHNAVĒ NAMAH". Then he should concentrate on the supreme Lord Narayana, possessing of the six divine opulances; power, virtue, fame, wealth, wisdom and renunciation; each in its fullest measure. Then he should say the following prayers.

"MAY SRI HARI denoted by AUM afford me protection on all sides and from all dangers. That SRI HARI with His lotus feet on the back of Garuda, wielding His conch, discus, shield, sword, mace, arrow, bow and noose in His eight hands and possessed of the eight mystic powers protect me. May He, appearing as Matsya (fish) protect me in water from all the aquatic creatures. May VĀMANA (the dwarf incarnation) also called TRIVIKRAMA (who measured the entire universe in less than three paces) protect me on land and in space. May Lord NRISIMHA (halfman-half lion incarnation) protect me from all dangers associated with demons, forests and wild beasts. May Lord VARĀHA (the divine boar incarnation) protect me on the roads. May Lord RĀMA accompanied by His brother Lakshmana protect me on the mountains and at places away from home. May the divin sage NĀRĀYANA keep me aloof from violent religious practices and all evil spells and the sage NARA from pride. May Lord DATTĀTRĒYA guard me against the risk of abandoning the practise of yoga and may Lord KAPILA save me from the bondage of all actions. May the divine sage SANTKUMĀRA guard me against the shafts of cupid and Lord HAYAGRĪVA, from the sin of neglecting to offer prostations to the images of the Lord. May the celestial sage NĀRADA protect me from the sins of omissions and transgresssions during the worship of the deities. May Lord KŪRMA (the turtle incarnation) keep me away from the sufferings of the different types of Hell. May Lord DHANWANTARI (the medical doctor incarnation) guard me against all diseases and Lord RISHABHADEVA protect me from all dualities like happiness and distress etc.

May Lord YAJNA (the sacrificial-person incarnation) save me from public scandal; may Lord BALARĀMA protect me from death at the hands of a human being; may Lord SĒSHA (the Lord of Serpents) protect me from all serpent bites and poisons; may the divine sage VĒDAVYĀSA guard me against ignorance; may Lord BUDDHA protect me against heretical creeds and neglect of duties. May Lord KALKI protect me from all the impurities and sins of Kali age.

May Lord KĒSAVA protect me with His mace in the early mornings; may Lord GŌVINDA protect me during the sangava hours (2 hours after sunrise); may Lord NARAYANA protect me in the forenoon,may Lord VISHNU with his sudarshana chakra protect me during the midday. May Lord MADHUSŪDANA protect me in the afternoons; may Lord MADHAVA protect me at dusk time; may Lord HRISHIKĒSHA guard me in the first part of the night, Lord PADMANABHA during the second part of the night (till midnight), may the Lord with SRIVATSA protect me in the later part of the night, Lord JANĀRDHANA during the last part of the night and Lord DĀMŌDARA (having been tied by a rope around the stomach by Yasōda) protect me at dawn; may Lord VISWESWARA manifested as the time-spirit or Death protect me during twilight hours.

May Lord SUDARSANA (the discus personified) burn up all evils and enemies. May the Lord's mace, Kaumōdakī, crush to death all evil spirits like Kūshmāndas ( a class of Imps) and completely pound the Vaināyakas ( a class of malevolent demigods who are living obstacles to all noble and benevolent undertakings), Yakshas (a species of ghosts), Rākshasas (ogres), Bhūtas (ghosts) and Grahas (evil demons who seize upon children). May PĀCHAJANYA, the divine conch blown by Lord SRI KRISHNA, pierce the hearts of all evil-doers and drive away all Yātūdhanas (ogres), Mātrukas (female imps), prmathas (some evil spirits attending on Lord Siva), goblins and Brahmarakshasas. May the Lord's sword NANDAKA cut down and mow down all sinners, evil-doers and enemies and may the Lord's shield blind the eyes of evil-eyed. May GARUDA ( the eagle carrier), Lord VISHWAKSENA, the commander-in-chief of the Vaishnava army, protect me from all dangers, and finally LOrd NRISIMHA protect us everywhere and anywhere and this NĀRĀYANA KAVACHA, imbued with the spirit of Supreme Lord NĀRĀYANA, protect us always.§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§

# ఆవు పావలా - బందె ముప్పావలా

**తెన్నేటి సుధ**

సోమేశ్వర్రావ్ :- (ఉత్సాహంగా) పార్వతీ, నిజంగా మనం చాలా అదృష్టవంతులం. మన కల్యాణి కూడా చాలా అదృష్టవంతురాలు.

పార్వతి : ఏమిటండీ హడావుడి. నిన్న అమ్మాయిని చూసివెళ్ళిన వాళ్ళు నచ్చిందని కబురు చేశారా?

